http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

బుధవారం 15 జూలై 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.
ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకోవాలి



- ఈ ఏడాది తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా వర్షపాతం తక్కువగా నమోదవుతోంది
- దీంతో కృష్ణా, గోదావరి ఆయకట్టు ప్రాంతాల్లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉంది
- అందుకు అనుగుణంగా రైతులు పంటలను ఎంపిక చేసుకోవాలి

హైదరాబాద్

ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల సాగు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ రోజు నిర్వహించిన 'రైతు నేస్తం' కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన - మిగతా3లో

## ఏఐ ఉపయోగించండి... సైబర్ భద్రత పటిష్ఠం చేయండి





- బ్యాంకులకు ఆర్బీఐ కీలక సూచన
- ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల సీఈవోలతో ఆర్బీఐ గవర్నర్ సమావేశం
- ఏఐ, సైబర్ సెక్యూరిటీపై దృష్టి పెట్టాలని బ్యాంకులకు కీలక సూచన
- వినియోగదారులే కేంద్రంగా సేవలు అందించాలని దిశానిర్దేశం
- సీబీడీసీ, యూపీఐ, నకిలీ నోట్ల గుర్తింపు వంటి అంశాలపై చర్చ

## హార్మూజ్ జలసంధిపై ట్రంప్ యూటర్న్

- 20 శాతం టోల్ ప్రతిపాదన వెనక్కి!
- హార్మూజ్ జలసంధిలో కార్గోపై 20 శాతం సుంకం ప్రతిపాదనను ఉపసంహరించుకున్న ట్రంప్
- సుంకానికి బదులుగా గల్ఫ్ దేశాలతో వాణిజ్య, పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకుంటామని వెల్లడి
- ఈ ఒప్పందాల వల్ల అమెరికాలో లక్షల ఉద్యోగాలు వస్తాయని ట్రంప్ ప్రకటన
- ఒక్కరోజు ముందే హార్మూజ్ భద్రతకు తాము డబ్బు వసూలు చేస్తామని ట్రంప్ ప్రకటన
- ఇరాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకున్న పరిణామం

# ఆర్ఆర్ఆర్ ఆరంభించండి

- ఉత్తర భాగం నిర్మాణ పనుల ప్రారంభానికి కేంద్ర కేబినెట్ అనుమతి ఇప్పించండి
- ఫ్యూచర్ సిటీ--బందరు పోర్ట్ గ్రీన్‌ఫీల్డ్ రహదారికి అనుమతులు ఇవ్వండి
- రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయ రహదారి నిర్మించండి
- శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు అటవీశాఖ అనుమతులు ఇప్పించండి
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి



న్యూఢిల్లీ

రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి సంబంధించి ఇప్పటికే 95 శాతం భూసేకరణ పూర్తయినందున పనుల ప్రారంభానికి కేంద్ర కేబినెట్ అనుమతి ఇప్పించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం గడ్కరీతో ఢిల్లీలోని ఆయన నివాసంలో రేవంత్ భేటీ అయ్యారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని సీఎం కోరారు. ఆర్ఆర్ఆర్ రెండువైపులా ఏకకాలంలో పనులు ప్రారంభమైతే నిర్మాణం త్వరగా పూర్తవుతుందని, నిర్మాణ వ్యయం తగ్గుతుందని వివరించారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ నుంచి ఏపీ రాజధానికి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మిస్తామని ఏపీ పునర్విభజన చట్టంలో పేర్కొన్నందున వెంటనే ఆ రహదారికి - మిగతా3లో



## ఉక్రెయిన్‌పై అణుదాడిని ఆపిన మోదీ

- పోలండ్ మంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు
- ఉక్రెయిన్‌పై అణుదాడిని ప్రధాని మోదీ నివారించారన్న పోలండ్ మంత్రి
- రష్యాతో భారత్‌కు ఉన్న సంబంధాలే ఇందుకు కారణమని వ్యాఖ్య
- మోదీ చెప్పే మాటలను పుతిన్ శ్రద్ధగా వింటారని వ్యాఖ్య
- 2022 చివర్లో అణుయుద్ధ భయాలు పెరిగిన వేళ ఈ పరిణామం

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు



- ఈనెల 20న క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఎల్ఐజీ ఇళ్లకు శ్రీకారం
- క్యూర్ పరిధిలో ఎల్ఐజీ ఇళ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష
- ఈ నెల 20న విధివిధానాలు, అర్హతలు, దరఖాస్తులు ప్రకటన
- దశల వారీగా లక్ష ఎల్ఐజీ ఇళ్లు నిర్మించనున్నట్లు వెల్లడి

హైదరాబాద్

హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధిలో ఎల్ఐజీ ఫ్లాట్ల పథకానికి ఈ నెల 20న శ్రీకారం చుట్టనున్నట్లు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఈ ఆర్థిక సంవత్సరంలోనే దశల వారీగా లక్ష ఎల్ఐజీ ఇళ్లు నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. క్యూర్ పరిధిలో ఎల్ఐజీ ఇళ్ల పథకంపై హౌసింగ్ బోర్డు అధికారులతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ నెల 20న పథకం పేరు, లోగో, అర్హతలు, దరఖాస్తులు, అమలు విధానం, మార్గదర్శకాలను ప్రకటించనున్నట్లు మంత్రి తెలిపారు. తొలి విడతలో క్యూర్ పరిధిలోని ప్రతీ నియోజకవర్గంలో 500 నుంచి వెయ్యి ఎల్ఐజీ ఫ్లాట్లు నిర్మించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే స్థలాలు గుర్తించి హౌసింగ్ బోర్డు పొజిషన్‌లోకి తీసుకుందని పొంగులేటి తెలిపారు. ఫ్లాట్ల విస్తీర్ణం, డిజైన్, ఎక్కడ ఎన్ని నిర్మించాలనే విషయాలపై సీఎంతో చర్చించి మూడు రోజుల్లో - మిగతా3లో



## వాణిజ్య నౌకలపై దాడులు ఆగిపోవాలి

- హార్మూజ్‌లో దాడులపై భారత్ సీరియస్
- పశ్చిమాసియాలో మళ్లీ ముదురుతున్న యుద్ధం
- హార్మూజ్‌లో ప్రయాణిస్తున్న యూఏఈకి చెందిన రెండు నౌకలపై ఇరాన్ దాడి
- ఈ ఘటనలో ఒక భారతీయ నావికుడు మరణం
- ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేసిన భారత్

## కోర్టునే తప్పుదోవ పట్టిస్తారా?

- ఇది అహంకారం కాకపోతే మరేంటి?"
- ఇన్‌ఫ్లూయెన్సర్లపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం
- 'దివ్యాంగులపై జోకులు, కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘనలు
- ఇది అహంకారం కాకపోతే ఇంకేంటి
- సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్స్‌పై సుప్రీంకోర్టు ఫైర్

# నత్తనడకన సర్ ప్రక్రియ



- గడువు పొడిగించాలని పొన్నం విజ్ఞప్తి
- సర్ ప్రక్రియకు ఇంకా పది రోజులే సమయం
- గడువు దగ్గర పడటంతో డీసీసీ అధ్యక్షులతో కలిసి సీఈవో సుదర్శన్‌రెడ్డిని కలిసిన పొన్నం ప్రభాకర్
- ఎస్ఐఆర్ ప్రక్రియ గడువు పొడిగించాలని విజ్ఞప్తి

హైదరాబాద్

రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ గడువు పొడిగించాలని కాంగ్రెస్ నేతలు కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, డీసీసీ అధ్యక్షులు సీఈవో సుదర్శన్‌రెడ్డిని కలిశారు. హైదరాబాద్ జిల్లాలోని 15వ శాసన సభ నియోజకవర్గాల్లో నత్తనడకన సాగుతోందని సుమారు 20 శాతమే పూర్తయిందని హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బీఎల్ఓలు ఇళ్లకు రావడం లేదని నింపిన ఫారాలు కూడా తీసుకెళ్లడం లేదని మంత్రి, కాంగ్రెస్ నేతలు - మిగతా3లో

# వాణిజ్య నౌకలపై దాడులు ఆగిపోవాలి



హర్మూజ్ జలసంధి వంటి అంతర్జాతీయ సముద్ర మార్గాల్లో వాణిజ్య నౌకల రాకపోకలకు ఆటంకం కలిగించడాన్ని, అందులోని సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని ఇరాన్ జరిపిన దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న రెండు నౌకలపై జరిగిన లక్షిత దాడులపై తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయానికి చెందిన డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ (డీసీఎం) మహమ్మద్ జావాద్ హొస్సేనీను భారత విదేశాంగ శాఖ పిలిపించిన వెంటనే ఈ అధికారిక ప్రకటన వెలువడింది. కాగా, ఒమన్ తీరంలో ప్రయాణిస్తున్న యూఏఈకి చెందిన రెండు చమురు ట్యాంకర్లపై ఇరాన్ క్షిపణులతో దాడి చేయగా, ఈ ఘటనలో ఒక భారతీయ నావికుడు మృతి చెందాడు. పలువురు గాయపడ్డారు. అనంతరం భారత విదేశాంగ శాఖ కీలక ప్రకటన చేసింది. సముద్ర మార్గాల్లో దాడులు పునర్ ప్రారంభం కావడం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరగడంపై భారత విదేశాంగ శాఖ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పశ్చిమాసియాలో ప్రశాంతత, భద్రత, స్థిరత్వాన్ని కాపాడేందుకు శత్రుత్వాలకు తక్షణమే ముగింపు పలకాలని పిలుపునిచ్చింది. అలాగే శాంతి కోసం చర్చలు, దౌత్యపరమైన సంప్రదింపులు జరపాలని కోరింది. అంతర్జాతీయ చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా ప్రపంచ నౌకాయాన మార్గాల్లో అడ్డంకులు లేని రాకపోకలు, సముద్ర వాణిజ్యాన్ని త్వరగా పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేసింది. పశ్చిమాసియాలోని వాణిజ్య నౌకలు, సైనికేతర కేంద్రాలపై దాడులు ఆగిపోవాలని పేర్కొంది.

**'క్షతగాత్రుల్లో ఇద్దరి పరిస్థితి విషమం'**

ఒమన్ తీరంలో అల్ బాహియా, మొంబాసా అనే పేరు గల రెండు నౌకలపై జరిగిన దాడుల పట్ల భారత్ తీవ్ర ఆందోళన చెందుతోందని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. ఈ రెండు నౌకల్లో మొత్తం 46 మంది సిబ్బంది ఉండగా, వారిలో 30 మంది భారతీయులేనని తెలిపారు. అల్ బాహియాలో పనిచేస్తున్న 12 మంది భారతీయులలో ఒకరు మరణించారని, మరొకరు గాయపడ్డారని పేర్కొన్నారు. మొంబాసాలో ఉన్న 18 మంది భారతీయుల్లో 9 మంది సిబ్బంది గాయపడ్డారని, వీరిలో ఇద్దరి పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉందని వెల్లడించారు. అలాగే మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన సిబ్బంది త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. "బాధిత భారతీయ నావికులకు అవసరమైన సహాయం అందేలా చూసేందుకు యూఏఈలోని ఇండియన్ ఎంబసీ, కాన్సులేట్ అక్కడి పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నాయి. యూఏఈ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాయి. హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న రెండు నౌకలపై జరిగిన క్షిపణి దాడిలో ఒక భారతీయ నావికుడు మరణించాడు. పలువురు గాయపడ్డారు. ఈ ఘటనపై తీవ్ర నిరసన తెలియజేయడానికి మంగళవారం ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయం డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్‌ను భారత్ పిలిపించింది. పశ్చిమాసియాలో జరుగుతున్న అన్ని పరిణామాలను మేము నిశితంగా గమనిస్తున్నాం. హర్మూజ్ జలసంధి గుండా సురక్షితమైన, స్వేచ్ఛాయుతమైన నౌకాయానానికి, వాణిజ్యానికి మద్దతుగా మేము మా వైఖరిని స్థిరంగా కొనసాగిస్తున్నాం. ఎందుకంటే హర్మూజ్‌లో నౌకాయానం భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు ఆర్థిక, ఇంధన భద్రతను కల్పించడంలో సహాయపడుతుంది" అని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు.

**అక్కడి పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నాం : యూఏఈలోని ఇండియన్ ఎంబసీ**

హర్మూజ్‌లో వాణిజ్య నౌకలపై జరిగిన దాడిలో భారతీయ నావికుడు మరణించడంపై యూఏఈలోని ఇండియన్ ఎంబసీ స్పందించింది. భారతీయ నావికుడి మృతికి సంతాపం తెలిపింది. అక్కడి పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొంది. "అల్ బహియా, మొంబాసా అనే రెండు నౌకలపై జరిగిన దాడుల్లో ఒక భారతీయ నావికుడు విషాదకరంగా మరణించడం పట్ల మేము సంతాపం తెలియజేస్తున్నాం. అక్కడి పరిస్థితిని మేము నిశితంగా గమనిస్తున్నాం. గాయపడిన వారికి, వారి కుటుంబాలకు అండగా ఉండడానికి స్థానిక అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నాం" అని యూఏఈలోని ఇండియన్ ఎంబసీ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది.

**ఇరాన్‌పై యూఏఈ ఫైర్**

మరోవైపు, హర్మూజ్‌లో తమ దేశ నౌకలపై దాడుల జరగడంపై యూఏఈ తీవ్రంగా మండిపడింది. ఈ దాడులను అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనగా పేర్కొంది. దేశ భద్రత, జాతీయ ప్రయోజనాల పరిరక్షణ కోసం అవసరమైన చర్యలు తీసుకునే హక్కు తమకు ఉందని తెలిపింది. పరిస్థితిని ఎదుర్కొనేందుకు భద్రతా వ్యవస్థలను అప్రమత్తం చేసినట్లు ప్రకటించింది. ఇరాన్ వెంటనే ఇలాంటి రెచ్చగొట్టే దాడులను నిలిపివేయాలని, అన్ని రకాల ఘర్షణలను షరతులు లేకుండా విరమించాలని, హర్మూజ్‌ను పూర్తిగా తెరవాలని కోరింది. ప్రపంచ వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం కోసం ఇది అత్యవసరమని అభిప్రాయపడింది.

# "కోర్టునే తప్పుదోవ పట్టిస్తారా?



దివ్యాంగులపై జోకులు వేసి, కోర్టు ఉత్తర్వులను సైతం ఉల్లంఘించిన హాస్య నటుడు సమయ్? రైనా, యూట్యూబర్లు రణవీర్ అల్హాబాదియా, ఆశీష్? చంచలానీలపై సుప్రీంకోర్టు మంగళవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వీరంతా తమకు తాముగా 'యూత్ ఐకాన్లు'గా ప్రకటించుకున్నారని వ్యాఖ్యానించింది. సమయ్ రైనా, రణ్‌వీర్ అల్హాబా దియాతోపాటు మరికొందరు కమెడియన్లు దివ్యాంగులపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని ఎస్?ఎంఏ క్యూర్ ఫౌండేషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. దీనితో గతంలో విచారణ చేసిన న్యాయస్థానం, దివ్యాంగులకు గౌరవ, మర్యాదలు ఇవ్వాలని, వారి విజయాల గురించి ఈ కమెడియన్స్? తమ షోలలో చెప్పాలని ఆదేశించింది. అంతేకాదు తమ షోలకు దివ్యాంగులను కూడా ఆహ్వానించి, వచ్చిన నిధులను బాధితుల చికిత్సకు అందజేయాలని ఆదేశించింది. తాజాగా చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం దీనిపై మరోసారి విచారణ చేపట్టింది. సమయ్ రైనా తన షోకి వికలాంగులను ఆహ్వానించకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

"సమయ్ రైనా కోర్టును తప్పుదోవ పట్టించానడంలో మాకు ఎలాంటి సందేహం లేదు. ఈ కోర్టు ముందు ఇచ్చిన ఉత్తర్వులను అతడు పూర్తిగా బరితెగించి ఉల్లంఘించాడు. నిన్న కంప్లయన్స్? అఫిడవిట్? దాఖలు చేశామని పేర్కొన్నాడు. కానీ అతను ఎలాంటి అఫిడవిట్ దాఖలు చేయలేదు. ఇది తీవ్రమైన దుష్ప్రవర్తన. దేశం వెలుపల ఉండడం వల్ల తాము న్యాయవ్యవస్థ పరిధికి అతీతులమని వారు భావిస్తున్నారు. ఇది అహంకారం కాకపోతే మరేంటి? ఒకవేళ ఇది అహంకారం కాకపోతే, మనం ఆక్స్?ఫర్డ్ డిక్షనరీని కూడా మార్చాలి ఉంటుంది" అని సీజేఐ సూర్యకాంత్? ఆగ్రహం వ్యక్తం చేశారు. తరువాత సమయ్? రైనాకు రూ.10 లక్షల జరిమానా విధించారు. తరువాత అతని న్యాయవాది అభ్యర్థనతో దానిని రూ.3 లక్షలకు తగ్గించారు. మరోసారి తప్పు చేస్తే ఈ మొత్తాన్ని రూ.30 లక్షలకు పెంచుతామని హెచ్చరించారు. జరిమానాను 2 వారాల్లోగా సుప్రీంకోర్టుకు జమ చేయాలని సీజేఐ ఆదేశించారు.

**ఇంతకీ ఏం జరిగింది?**

"స్పైనల్ మస్కులర్ అట్రోఫీ (ఎస్?ఎంఏ) వ్యాధి చికిత్సకు అయ్యే అధిక ఖర్చుపై సమయ్ రైనా అనుచిత వ్యాఖ్యలు చేశారు. అక్కడితో ఆగకుండా ఆ వైకల్యం ఉన్న ఒక వ్యక్తిని ఎగతాళి చేశాడు" అని క్యూర్ ఎస్ఎంఏ ఇండియా ఫౌండేషన్ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ వేసింది. 'ఇండియాస్ గాట్ లేటెంట్' హోస్ట్‌గా ఉన్న సమయ్ రైనాతోపాటు ఇతర సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు విపున్ గోయల్, బాల్‌రాజ్ పరమ్‌జీత్ సింగ్ ఘాయ్, సోనాలీ థక్కర్, నిశాంత్ జగదీశ్ తన్వర్ దివ్యాంగులపై వేసిన అసభ్యకరమైన, అనుచితమైన జోకులు గురించి తెలిపింది. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా సదరు సంస్థ తరపున హాజరైన సీనియర్ అడ్వకేట్ అపరాజితా సింగ్, సమయ్ రైనా తను నిర్వహించిన షోలకు దివ్యాంగులనుకానీ, తమను కానీ ఆహ్వానించలేదని చెప్పారు. దీనితో సుప్రీంకోర్టు సదరు ఇన్ఫ్లూయెన్సర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

వికలాంగుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కఠిన చట్టం అవసరమని సుప్రీంకోర్టు నొక్కి చెప్పింది ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలోనే దివ్యాంగులను, అరుదైన జన్యుపరమైన రుగ్మతలతో బాధపడేవారిని అవమానంచేలా లేదా ఎగతాళి చేసేలా వ్యాఖ్యలు చేయడాన్ని శిక్షార్హమైన నేరంగా పరిగణించాలని పేర్కొంది. ఇందుకోసం ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని గురువారం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. అంతేకాదు భవిష్యత్తులో తమ ప్రవర్తన పట్ల జాగ్రత్తగ ఉండాలని ఇన్?ఫ్లూయెన్సర్లను హెచ్చరిస్తూ, దివ్యాంగుల విజయగాథనలపై నెలకు రెండు కార్యక్రమాలు లేదా షోలు నిర్వహించాలని సమయ్ రైనాను, ఇతరులను ధర్మాసనం ఆదేశించింది. కానీ వారు అలా చేయకపోవడంతో తాజాగా సుప్రీంకోర్టు వారిపై ఆగ్రహం వ్యక్తం చూస్తూ, జరిమానా విధించింది.

# 3 ఏళ్ల ఫీజు వాపసు ఇచ్చేయండి

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల పెంపుపై వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు గత నాలుగేళ్ల ఫీజు రికార్డులను పది రోజుల్లోగా సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, గత మూడేళ్లుగా రాష్ట్రంలో ఏటా 5 శాతానికి పైగా ఫీజులు పెంచిన ప్రైవేట్ పాఠశాలలు, ఆ అదనపు మొత్తాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు తిరిగి చెల్లించాలని పేర్కొన్నారు. ఇకపై ఫీజు రికార్డులకు సంబంధించిన సమాచారం విద్యాశాఖ పోర్టల్‌లో ప్రజలకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ఇకపై ప్రైవేట్ పాఠశాలలు వార్షిక ఫీజులను 5శాతానికి మించి పెంచకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు సీఎం. ఒకవేళ ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత పాఠశాలలపై రూ.50వేల నుంచి రూ.1 లక్షవరకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అలాగే, ఆ పాఠశాల గుర్తింపును కూడా రద్దు చేస్తామన్నారు. ఈ మేరకు కొత్త ఆర్డినెన్స్? జారీ చేశారు. అయితే, ఈ నిర్ణయం ద్వారా పంజాబ్‌లోని దాదాపు 32లక్షలకు పైగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రయోజనం పొందుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఈ ఆర్డినెన్స్ అమలుతో, పంజాబ్‌లోని ప్రైవేట్ పాఠశాలలు వార్షిక ఫీజులను 5 శాతానికి మించి పెంచలేవని సీఎం భగవంత్? మాన్ తెలిపారు. ఒకవేళ ఏదైనా పాఠశాల దీనికంటే ఎక్కువగా ఫీజులను పెంచాలనుకుంటే, సంబంధిత అధికారి నుంచి ముందస్తు అనుమతి తీసుకోవడం తప్పనిసరి చెప్పారు. అలాగే, గత ప్రభుత్వాలు అనవసరమైన ఫీజులు విధించడానికి ప్రైవేట్ విద్యా సంస్థలను అనుమతించాయని, దీనివల్ల విద్యా వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆయన ఆరోపించారు. అయితే, విద్యా సంస్థలు, వివిధ ఖాతాల ద్వారా ఫీజులు వసూలు చేసి, విద్య పేరుతో లాభాలు ఆర్జించకూడదని తెలిపారు. మరోవైపు, ఈ ఆర్డినెన్స్?కు ఆమోదం తెలిపిన గవర్నర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. "పంజాబ్ విద్యార్థుల తల్లిదండ్రులకు అనుకూలమైన ప్రయోజనాలను చేకూర్చడానికి మేం తీసుకున్న ఈ నిర్ణయానికి ఆమోద ముద్ర వేసినందుకు గవర్నర్ సాహెబ్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టడానికి ప్రభుత్వం తీసుకువచ్చిన 'పంజాబ్ రెగ్యులేషన్ ఆఫ్ ఫీజు ఆఫ్ అన్‌ఎయిడెడ్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ (సవరణ) ఆర్డినెన్స్ 2026'పై ఆయన సంతకం చేశారు.

## హర్మూజ్ జలసంధిపై ట్రంప్ యూటర్న్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. హర్మూజ్ జలసంధి మీదుగా రవాణా అయ్యే సరుకులపై 20 శాతం సుంకం (టోల్) విధించాలన్న తన ప్రతిపాదనను ఆయన విరమించుకున్నారు. ఈ సుంకానికి బదులుగా గల్ఫ్ దేశాలతో భారీస్థాయిలో వాణిజ్య, పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకోనున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రతిపాదించిన కేవలం 24 గంటల వ్యవధిలోనే ట్రంప్ తన నిర్ణయాన్ని మార్చుకోవడం గమనార్హం. మంగళవారం సోషల్ మీడియా వేదికగా ట్రంప్ ఈ వివరాలను వెల్లడించారు. "మధ్యప్రాచ్య దేశాల నేతలతో జరిపిన ఫలవంతమైన చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఒప్పందాలను భారీ డీల్స్‌గా అభివర్ణించిన ఆయన, ఇవి ఇరుపక్షాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు. ఈ ఒప్పందాల ద్వారా అమెరికాలో మరిన్ని కర్మాగారాలు, తయారీ ప్లాంట్లు ఏర్పాటవుతాయని, తద్వారా అధిక వేతనాలతో కూడిన లక్షలాది ఉద్యోగాలు సృష్టించబడతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నిజానికి సోమవారం నాడే ట్రంప్ ఈ సుంకం విధింపు ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. హర్మూజ్ జలసంధికి అమెరికా సంరక్షకుడిగా వ్యవహరిస్తుందని, ఈ కీలక మార్గంలో భద్రత కల్పించేందుకు అయ్యే వ్యయాన్ని తిరిగి రాబట్టేందుకే ఈ సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇరాన్‌తో తీవ్ర ఉద్రిక్తతల నెలకొన్న నేపథ్యంలో, ప్రపంచ చమురు రవాణాలో ఐదో వంతు వాటా కలిగిన ఈ జలసంధి భద్రత కోసం ఇటువంటి చర్యలు అవసరమని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ సుంకం ప్రతిపాదనపై గల్ఫ్ దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. దీనివల్ల అంతర్జాతీయ వాణిజ్యం, ఇంధన విపణిపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆయా దేశాలు భావించాయి. మరోవైపు, ఈ జలసంధిపై అమెరికా ఆధిపత్యాన్ని సహించేది లేదని ఇరాన్ హెచ్చరించింది. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్ తన నిర్ణయాన్ని సమీక్షించుకుని, సుంకం విధింపు కంటే ఆర్థిక దౌత్యానికే మొగ్గు చూపారు.

## ఏఐ ఉపయోగించండి...

## సైబర్ భద్రత పటిష్ఠం చేయండి

బ్యాంకింగ్ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగాన్ని పెంచాలని, సైబర్ భద్రతను పటిష్ఠం చేసుకోవాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా బ్యాంకులకు పిలుపునిచ్చారు. వినియోగదారులకే పెద్దపీట వేయాలని అన్నారు. మంగళవారం ముంబైలో ప్రభుత్వ రంగ మరియు ఎంపిక చేసిన ప్రైవేట్ రంగ బ్యాంకుల మేనేజింగ్ డైరెక్టర్లు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లతో ఆర్బీఐ నిర్వహించిన అర్ధవార్షిక సమావేశంలో ఆయన ఈ కీలక సూచనలు చేశారు. ఈ సమావేశానికి ఆర్బీఐ గవర్నర్‌తో పాటు డిప్యూటీ గవర్నర్లు స్వామినాథన్ జె., డా. పూనమ్ గుప్తా, ఎస్. సి. ముర్ము, రోహిత్ జైన్‌లతో పాటు పలువురు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, భారత బ్యాంకింగ్ రంగం అన్ని విభాగాల్లోనూ విస్తృతమైన వృద్ధిని సాధించిందని ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో, ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాలకు వివేకంతో కూడిన మద్దతును కొనసాగించాలని ఆయన బ్యాంకులను కోరారు. బ్యాంకింగ్‌లో టెక్నాలజీ పాత్ర పెరుగుతున్న నేపథ్యంలో, ఏఐ వంటి అధునాతన సాంకేతికతలను అందిపుచ్చుకోవాలని గవర్నర్ సూచించారు. దీని ద్వారా సేవలను విస్తరించవచ్చని, నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుకోవచ్చని, ఖర్చులను తగ్గించుకోవచ్చని ఆయన వివరించారు. అదే సమయంలో, సైబర్ దాడుల నుంచి రక్షణకు బలమైన వ్యవస్థలు, పటిష్ఠమైన అంతర్గత నియంత్రణలు తప్పనిసరి అని నొక్కి చెప్పారు. కస్టమర్ల డేటా దుర్వినియోగం కాకుండా, మోసాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సెంట్రల్ కేవైసీ రికార్డ్స్ రిజిస్ట్రీ (జఖ్జ=), నకిలీ కరెన్సీ నోట్ల గుర్తింపు, మ్యూల్ హంటర్ కార్యక్రమం, సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (జదీణజ), యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ (ఖు×), అకౌంట్ అగ్రిగేటర్ ఫ్రేమ్‌వర్క్ వంటి పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమాలపై బ్యాంకుల ప్రతినిధులు తమ అభిప్రాయాలను, ఫీడ్‌బ్యాక్‌ను ఆర్బీఐకి అందించారు. భారత బ్యాంకింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నామని వారు పునరుద్ఘాటించారు.

## ఉక్రెయిన్‌పై అణుదాడిని ఆపిన మోదీ



ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో అణ్వస్త్రాల ప్రయోగం జరగకుండా నివారించడంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక పాత్ర పోషించారని పోలండ్ డిప్యూటీ విదేశాంగ మంత్రి వ్లాడిస్లావ్ టియోఫిల్ బార్టోస్జెస్కీ ప్రశంసించారు. 2022 చివరి నాటికి ఉక్రెయిన్‌పై అణుదాడికి రష్యా సిద్ధమవుతోందన్న ఆందోళనలు వ్యక్తమైన తరుణంలో, ప్రధాని మోదీ జోక్యం చేసుకుని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ఒప్పించగలిగారని ఆయన వెల్లడించారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "ప్రధాని మోదీ అంతర్జాతీయ స్థాయిలో విశేష గౌరవం పొందిన గొప్ప రాజనీతిజ్ఞుడు. భారత్‌కు రష్యాతో చారిత్రక, సుదీర్ఘ సంబంధాలు ఉన్నాయి. అందుకే మోదీ మాటలను పుతిన్ అత్యంత శ్రద్ధతో వింటారు" అని పేర్కొన్నారు. రష్యాపై ప్రభావం చూపగలిగే అతికొద్ది మంది ప్రపంచ నేతల్లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పాటు మోదీ కూడా ఒకరని బార్టోస్జెస్కీ వివరించారు. 2022 ద్వితీయార్థంలో ఉక్రెయిన్ యుద్ధం తీవ్ర రూపం దాల్చినప్పుడు, రష్యా అణ్వస్త్రాలను ప్రయోగించవచ్చన్న భయాందోళనలు ప్రపంచవ్యాప్తంగా నెలకొన్నాయి. అయితే అప్పట్లో పెను ప్రమాదం తప్పడం వెనుక మోదీ దౌత్యం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మొదట్లో రష్యా నుంచి భారత్ రాయితీపై చమురు కొనుగోలు చేయడాన్ని పోలండ్ విమర్శించినప్పటికీ, ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడ్డాయని, ఒకరి ఆర్థిక, వ్యూహాత్మక అవసరాలను మరొకరు గౌరవిస్తున్నామని ఆయన తెలిపారు. ఉక్రెయిన్ సంక్షోభం విషయంలో భారత్ మొదటి నుంచి తటస్థ వైఖరిని అనుసరిస్తోంది. కేవలం దౌత్యపరమైన చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించుకోవాలని సూచిస్తోంది. అటు రష్యాతో ఆర్థిక సంబంధాలను కొనసాగిస్తూనే, ఇటు శాంతి స్థాపన కోసం పిలుపునిస్తోంది. ఈ క్రమంలో, ఉక్రెయిన్‌కు అండగా నిలుస్తున్న నాటో సభ్యదేశం పోలండ్ నుంచి మోదీ పాత్రపై ఈ స్థాయిలో ప్రశంసలు రావడం అంతర్జాతీయంగా భారత్ దౌత్య ప్రాముఖ్యతను చాటుతోంది.

# ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

జాగ్రత్తలపై సూచనలు చేశారు. రైతులతో నేరుగా మాట్లాడి వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ.. ఈ ఏడాది తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా వర్షపాతం తక్కువగా నమోదవుతోందన్నారు. దీంతో కృష్ణా, గోదావరి ఆయకట్టు ప్రాంతాల్లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా రైతులు పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. భూగర్భ జలాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించి రైతులకు సరైన సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ, నీటిపారుదల శాఖ, భూగర్భ జలాల శాఖ, భారత వాతావరణ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వాలని చెప్పారు. వర్షపాతం తక్కువగా ఉన్నందున జొన్న, సజ్జ, కొర్ర, పెసర, మినుము, కంది వంటి తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని మంత్రి సూచించారు. అలాగే శాస్త్రవేత్తలు సూచించిన విధంగా తక్కువ కాలంలో పండే, తక్కువ నీరు అవసరమయ్యే అధిక దిగుబడి పంట రకాలను ఎంచుకోవాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఐఐఎంఆర్ డైరెక్టర్ మాట్లాడుతూ కొర్ర, సజ్జ, జొన్న వంటి చిరుధాన్యాల సాగును పెంచాలని రైతులకు సూచించారు. భారత వాతావరణ శాఖ(ఐఎండీ) హైదరాబాద్ సంచాలకురాలు స్టెల్లా మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఇప్పటివరకు సాధారణం కంటే 30 నుంచి 35 శాతం వరకు తక్కువ వర్షపాతం నమోదైందన్నారు. వచ్చే



మూడు నెలల్లో కూడా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున తక్కువ నీరు అవసరమయ్యే పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు మాట్లాడుతూ ఎగువ రాష్ట్రాల్లో కూడా వర్షపాతం తక్కువగా ఉండటంతో కృష్ణా, గోదావరి నదుల్లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉందన్నారు. అందువల్ల నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటలు సాగు చేయాలని సూచించారు. భూగర్భ జలాల శాఖ డైరెక్టర్ జిల్లాల వారీగా భూగర్భ జలాల పరిస్థితిని వివరించారు. రాబోయే రోజుల్లో నీటి మట్టం మరింత తగ్గే అవకాశం ఉన్నందున వరి, చెరకు వంటి ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.

# మెట్రో అనుమతుల్లో జాప్యం పెంచుతోంది అంచనా వ్యయం

హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు మొదటి దశ స్వాధీనానికి కావాల్సిన రూ.13,600 కోట్ల రుణం, రెండో దశ విస్తరణకు సంబంధించిన అంశాలపై కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోంది. దీంతో అంచనా వ్యయం భారీగా పెరిగిపోతుంది. ఆలస్యం అవుతున్న కొద్దీ ఆ భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడుతుందని ఇంజినీరింగ్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వీలైనంత త్వరగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం చేసుకొని మెట్రో ప్రాజెక్టు పనులను ప్రారంభించాలని హైదరాబాద్ వాసులు కోరుతున్నారు.

**జాయింట్ వెంచర్‌గా ప్రాజెక్టు**

హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు భారం భారీగా పెరిగిపోతోంది. కేంద్రం సూచనల మేరకు డీపీఆర్‌లో చేసిన సవరణలు త్వరగా పూర్తి కాకుంటే ఈ అంచనా మరింత పెరిగే అవకాశం ఉందని మెట్రో వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. రెండో దశలో పార్ట్–ఏ, పార్ట్–బీ కింద మొత్తం 8 కారిడార్లతో 162.5 కిలోమీటర్ల మేర ప్రాజెక్టును ప్రతిపాదించారు. ప్రాజెక్టును 50 : 50 నిష్పత్తిలో జాయింట్ వెంచర్‌గా చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి.

**సవరణ వ్యయంతో కేంద్రానికి డీపీఆర్**

పార్ట్–ఏకు సంబంధించిన డీపీఆర్‌ను 2024 నవంబర్ 4న, పార్ట్–బీ డీపీఆర్‌ను 2025 జులైలో కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం పంపింది. అనంతరం రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి భారత్ ఫ్యూచర్‌సిటీ వరకు 39.6 కిలోమీటర్ల కారిడార్‌ను మూడో దశగా విడదీశారు. దీంతో 7 కారిడార్లతో 122.9 కిలోమీటర్ల మేర నిర్మాణానికి రూ.35,000 కోట్ల అంచనా వ్యయంతో సవరించిన డీపీఆర్‌ను కేంద్రానికి పంపారు.

**అనుమతులు సహా ఇతర అంశాల్లో జాప్యం**

మొదటిసారిగా నవంబర్ 2024లో కేంద్ర ప్రభుత్వానికి అందజేసిన అంచనా వ్యయం రూ.34,260 కోట్లుగా ఉంది. ఈ మధ్య కాలంలో అందజేసిన ప్రతిపాదనల అంచనా వ్యయం రూ.38,590 కోట్లుగా ఉంది. అంటే అంచనా



వ్యయం రూ.4,330 కోట్లకు పెరిగింది. అనుమతులు సహా ఇతర అంశాల్లో జాప్యం కారణంగా అంచనా వ్యయం పెరుగుతోంది. అయితే ఆ భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడుతుందని ఇంజినీరింగ్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**ప్రాజెక్ట్ అసెస్‌మెంట్ ఆరు నెలల్లో పూర్తి**

మొదటి దశ స్వాధీనానికి రెండో దశ విస్తరణకు సంబంధించిన అంచనాలను తయారు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కన్సల్టెన్సీగా ఎస్బీఐ క్యాప్స్?ను నియమించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు ఇంతవరకు విడుదల కాలేదు. గతంలో జరిగిన చర్చల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తమ ప్రతినిధిని ఇప్పటికే నియమించింది. త్వరగా కన్సల్టెన్సీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీచేస్తే మెట్రో రైల్ ప్రాజెక్ట్ అసెస్?మెంట్ ఆరు నెలల్లో పూర్తయ్యే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

**ప్రాజెక్టుకు సంబంధించిన ఆస్తుల అంచనా**

హైదరాబాద్ మెట్రో మొదటి దశ స్వాధీన ప్రక్రియ, రెండో దశ విస్తరణ, నిర్మాణ వ్యయం, రుణ సేకరణ అంశాలపై కన్సల్టెన్సీ సంస్థ ఎస్బీఐ క్యాప్స్ అధ్యయనం చేసి నివేదిక అందించనుంది. కన్సల్టెన్సీ అధికారులు మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన ఆస్తుల అంచనా, విస్తరణ ప్రణాళికల పరిశీలన, డ్యాక్యుమెంట్లను పరిశీలన చేసేందుకు డిసెంబర్ వరకు సమయం తీసుకొనే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## 15 ఏళ్లుగా నరకం అనుభవిస్తున్నాం..

# మా గోడు వినండి

**సుప్రీంకోర్టులో హైదరాబాద్ మహిళ కన్నీటిపర్యంతం**

**ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేసిన సీజేఐ**

**న్యూఢిల్లీ:** సుప్రీంకోర్టులో ఓ మహిళా పిటిషనర్ కన్నీరుమున్నీరుగా విలపించారు. 15 ఏళ్లుగా తమ కుటుంబం తీవ్ర మనోవేదనకు గురవుతోందని, ఒక్కసారి తమ గోడు వినాలని హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళ... ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్‌ను వేడుకున్నారు. అవసరమైతే ఆన్‌లైన్‌లో విచారణకు హాజరుకావాలని, అనవసరంగా ప్రయాణ ఖర్చులు భరించవద్దని సీజేఐ సూచించారు. తన కేసుకు సంబంధించి స్వయంగా వాదనలు వినిపించేందుకు హైదరాబా ద్ నుంచి వచ్చిన సదరు మహిళ సోమవారం ఉదయం మెన్షన్ సమయంలో మాట్లాడుతూ... 'పదిహేనేళ్లుగా మేం జీవచ్ఛవాల్లా బతుకుతున్నాం. మా కుటుంబాలు పూర్తిగా నాశనమయ్యాయి. పిల్లలకు కనీసం తిండిపెట్టలేని, చదువు చెప్పించలేని దీనస్థితిలో ఉన్నాం. నా బాధ మీ మనసుకు చేరాలనే ఇక్కడికి వచ్చాను. ఒక మహిళకు మంగళసూత్రం కంటే మరేదీ ఎక్కువ కాదు.. ఇప్పుడు నా మెడలో ఏముందో చూడండి' అంటూ తన మంగళసూత్రం తీస్తూ భావోద్వేగానికి గురయ్యారు. ఆన్‌లైన్‌లో హాజరుకండి: సహారా ఆస్తుల విక్రయ వ్యవహారాలకు సంబంధించిన ఈ కేసులో మహిళ ఆవేదనకు స్పందించిన జస్టిస్ సూర్యకాంత్ ఆమెకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. 'మీరు సుప్రీంకోర్టుకు రావడానికి ప్రయాణ ఖర్చులు వృథా చేసుకోవద్దు. ఇక్కడికి రావాల్సిన అవసరం లేదు. ఆన్‌లైన్‌లో హాజరుకండి. మీ వాదనలు ఎంతసేపైనా వింటాం. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాతే నిర్ణయం ఉంటుంది' అని సీజేఐ చెప్పారు. సీజేఐ సూచనను మహిళ సున్నితంగా తిరస్కరించారు. తన జీవితం కంటే ఏదీ ముఖ్యం కాదని, తదుపరి విచారణకు కూడా తాను స్వయంగా వస్తానని



పట్టుబట్టారు. దీంతో వచ్చే వారం ఈ కేసు కోసం ఒక ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సీజేఐ ప్రకటించారు. ఆ రోజు బోర్డు జాబితాలో ఈ కేసును మొదటి వరసలో ఉంచుతామని, ప్రత్యేక ధర్మాసనమే కేసును విచారిస్తుందని చెప్పారు.

## ఆర్ఆర్ఆర్ ఆరంభించండి

-మొదటిపేజీ తరువాయి

అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్ట్‌కు 12 వరుసల రహదారి మంజూరు చేస్తే హైదరాబాద్--విజయవాడ మధ్య 100 కి.మీ. దూరం తగ్గుతుందని, సరకు రవాణా వేగవంతమవుతుందని సీఎం వివరించారు.

**అటవీశాఖ అనుమతులు ఇప్పించండి**

మన్ననూరు–శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి కేంద్ర అటవీ శాఖ అనుమతులు ఇప్పించేందుకు కృషి చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. నల్లమల అభయారణ్యం, శ్రీశైలం ఆలయం, శ్రీశైలం జలాశయాలు ఈ కారిడార్ పరిధిలో ఉంటాయని సీఎం తెలిపారు. అలాగే, హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు ఉన్న రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా మంచిర్యాల నుంచి హైదరాబాద్‌కు ఆరు వరుసల ప్రత్యామ్నాయ రహదారికి అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఈ ప్రత్యామ్నాయ రహదారికి అవసరమైన భూ సేకరణను తాము చేపడతామని తెలిపారు. ఈ ప్రత్యామ్నాయ రహదారి వ్యవసాయ, వ్యాపారపరంగా నూతన అవకాశాలను సృష్టిస్తుందన్నారు. ఈ సమావేశంలో ఎంపీ రఘువీర్ రెడ్డి, ఆర్అండ్‌బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారు, ఎక్స్అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావు, స్పెషల్ సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.

## నత్తనడకన సర్ ప్రక్రియ

-మొదటిపేజీ తరువాయి

ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే, తెలంగాణ వ్యాప్తంగా హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా 15 శాసనసభ నియోజక వర్గాల్లో జరుగుతున్న సమగ్ర ఓటర్ల సవరణ నత్తనడకన సాగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బీఎల్?ఓ, బీఎల్?ఏలకు సరైన అవగాహన లేకపోవడం వంటి కారణాలతో ఇప్పటి వరకు 15 – 20 శాతం కూడా పూర్తి కాని పరిస్థితి నెలకొందని వెల్లడించారు. సర్? ప్రక్రియ ముగిసేందుకు ఇంకా 10 రోజుల గడువు మాత్రమే మిగిలి ఉందని గుర్తుచేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని తామంతా సీఈవో సుదర్శన్‌రెడ్డిని కలిశామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్?లోని ఓటర్ల సవరణ ప్రక్రియ వేగవంతంగా క్షేత్రస్థాయిలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించామని తెలిపారు.

**పది రోజుల సమయం సరిపోదు**

హైదరాబాద్‌లో బీఎల్‌ఓలతో పాటు టీచర్లు, విద్యార్థులు, జీహెచ్‌ఎంసీ సిబ్బందిని కూడా భాగస్వామ్యం చేయాలని ఎన్నికల సంఘానికి సూచించినట్లు తెలిపారు. ఓటు లేకపోతే ప్రభుత్వ పథకాలు వర్తించవన్న చర్చ జరుగుతోందని ఈ నేపథ్యంలో అర్హత ఉన్న ఒక్కరి కూడా ఓటు పోకుండా చర్యలు తీసుకోవాలని సీఈవోను కోరినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌కు కూడా దిశా నిర్దేశం చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రానున్న పదిరోజులు మరింత చురుగ్గా పాల్గొనాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పది రోజుల సమయం సరిపోదని దీనికోసం మరింత గడువు ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని కోరారు.

**విద్యాసంస్థల సహాయం తీసుకోండి**

నగరం కేంద్రంగా 4500 పోలింగ్ కేంద్రాలున్నాయని పొన్నం పేర్కొన్నారు. హైదరాబాద్ అర్బన్‌లో ఓటర్ల సవరణ సరైన విధంగా జరగటం లేదని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో సర్? ప్రక్రియ బాగానే కొనసాగుతోందన్నారు. అర్బన్ ప్రాంతాల్లో మైగ్రేషన్ ఉండొచ్చని, ఇతర ప్రాంతాలకు మారవచ్చని తెలిపారు. ఇలా అనేక కారణాలతో స్పందన తక్కువగా ఉందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో నగరం పరిధిలోని ప్రైవేటు విద్యాసంస్థల సహాయం తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. "హైదరాబాద్‌లో ఈ ప్రక్రియ అనుకున్న రీతిలో నిర్వహించడం లేదు. నగరం కేంద్రంగా 4500 పోలింగ్ కేంద్రాలున్నాయి. హైదరాబాద్ అర్బన్‌లో ఓటర్ల సవరణ సరైన విధంగా జరగటం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో బాగానే కొనసాగుతోంది. అర్బన్ ప్రాంతాల్లో మైగ్రేషన్ ఉండొచ్చు, ఇతర ప్రాంతాలకు మారవచ్చు. ఇలా అనేక కారణాలతో స్పందన తక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో నగరం పరిధిలోని ప్రైవేటు విద్యాసంస్థల సహాయం తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశాం. బీఎల్‌ఓలు ఇళ్లకు రావడం లేదని, ఫామ్?లు సరిగా ఇవ్వడం లేదని, ఆన్‌లైన్ కావడం లేదనే సాంకేతిక సమస్యలను వెల్లడించాం. వీటన్నింటినీ అధిగమించేలా చర్యలు తీసుకోవాలని కోరాం"

**ఓటు మిస్ కాకుండా చూసుకోవాలి**

అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు తన ఓటు హక్కును కోల్పోవద్దని కోరుకుంటున్నమని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు స్వచ్ఛందంగా బీఎల్?ఓలను పిలిపించుకునైనా ఆన్?లైన్? చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు మిస్? కాకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, ఎమ్మెల్యేలు గణేశ్? నవీన్ యాదవ్, డీసీసీ అధ్యక్షులు దీపక్ జాన్, రోహిత్, రాజేశ్? తదితరులు పాల్గొన్నారు.

## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు



-మొదటిపేజీ తరువాయి

ప్రకటిస్తామని మంత్రి ప్రకటించారు.

**ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లను నిర్మిస్తాం**

గ్రామీణ ప్రాంతాలల్లో ఇందిరమ్మ ఇండ్లతో పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రభుత్వం ఇప్పుడు అదే సంకల్పంతో క్యూర్ పరిధిలో మరో చరిత్రాత్మక అడుగు వేస్తోందని పొంగులేటి తెలిపారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, హైదరాబాద్ నగరానికి 30 నుంచి 40 కిలోమీటర్ల దూరంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించడం వల్ల తమ జీవనోపాధి కోల్పోతామనే ఆందోళనతో చాలా మంది అక్కడ నివసించలేకపోయారని తెలిపారు. తమ ప్రభుత్వం పేదల జీవన వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని వారు నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే నియోజకవర్గాన్ని మంత్రి యూనిట్?గా కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లను నిర్మించి యాజమాన్య హక్కు కల్పించేలా ప్రణాళిక చేసినట్లు మంత్రి వివరించారు. సమావేశంలో హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వీపీ గౌతమ్, సీఈ రమణారెడ్డి, ఎల్ఏవో రవీందర్ రెడ్డి పాల్గొన్నారు..

**ఇందిరమ్మ ఇళ్ల కోసం 7 ప్రాంతాలు**

క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల స్థలాల ఎంపిక ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. ఇప్పటివరకు 7 ప్రాంతాలను ఖరారు చేయగా మిగిలిన ప్రాంతాలకు సంబంధించి భూమిని గుర్తించే పనిలో యంత్రాంగం చురుకుగా నిమగ్నమై ఉంది.

ఎంపికైన స్థలాలు ఇవే : –

నాంపల్లిలోని కుల్సుంపురలో 4.3 ఎకరాల్లో ఎల్ఐజీ, ఎంఐజీకి కలిపి 620 ఇళ్లతో టవర్?.

మల్లేపల్లిలోని నిలోఫర్ ఆసుపత్రి పక్కనున్న పోలీసు క్వార్టర్స్?లో 4.20 ఎకరాల్లో 680 ఫ్లాట్లు

కూకట్‌పల్లిలో ఐదెకరాల హౌసింగ బోర్డు స్థలం గుర్తింపు

రెడ్‌హిల్స్‌లో రెండెకరాల్లో 270 ఫ్లాట్లు

బహదూర్‌పుర నియోజకవర్గంలోని ఫారూఖ్‌నగర్‌లో 4 ఎకరాల్లో 600 ఫ్లాట్లు

మలక్‌పేటలోని ఓల్డ్ క్వార్టర్స్ ఆర్అండ్‌బీ 9.11 ఎకరాల్లో 1400 ఫ్లాట్లు

మలక్‌పేటలోని ఓల్డ్ క్వార్టర్స్ అర్అండ్‌బీ కాలడేరా 4.7 ఎకరాల్లో 630 ఫ్లాట్లు

## సంపాదకీయం

# యుద్ధంలో సమిధలవుతున్న సామాన్యులు

పశ్చిమాసియాలో నెలకొన్న శాంతియుత పరిస్థితులు మళ్లీ ఉద్రిక్తంగా మారిపోయాయి. ఇరాన్ ను లక్ష్యంగా చేసుకుని అమెరికా భీకర దాడులకు దిగింది. ప్రతిగా ఇరాన్ కూడా ఎదురు దాడులకు దిగింది. యుద్ధం మూలంగా కేవలం ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా నే కాకుండా సమీపంలోని లెబనాన్,గల్ఫ్ దేశాలకు తీవ్ర నష్టం కలిగించింది. అటు ఆయా దేశాల్లోని అమెరికా స్థావరాలకు తీవ్ర నష్టం కలిగించింది. యుద్ధం మూలంగా ప్రపంచ వ్యాప్తంగా చమురు కొరత ఏర్పడి పలు దేశాలు లాక్ డౌన్ దిశగా అడుగులు వేస్తున్నాయి. యుద్ధం మూలంగా కేవలం ఆస్తి, ఆర్థిక నష్టమే కాదు పెద్ద ఎత్తున ప్రాణ నష్టం కూడా సంభవించింది. ముఖ్యంగా ఇరాన్‌లో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో ముక్కుపచ్చలారని చిన్నారులు ఎందరో ఉన్నారు. ఎన్నో వందల మంది గాయాలపాలయ్యారు. పరస్పర దాడుల్లో ఆ రెండు దేశాలకు ఏ మేర నష్టం వాటిల్లిందన్న విషయాన్ని పక్కనపెడితే?ఇరాన్ దాడుల్లో భారత్ కు చెందిన ఓ వాణిజ్య నౌక ధ్వంసం కాగా? అందులోని ఓ భారతీయుడు గల్లంతయ్యాడు. ఈ ఘటన హార్మూజ్ జలసంధికి సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది.రెండు దేశాల మధ్య యుద్ధం కారణంగా ఆ దేశాలకు చెందిన ఆస్తి, ప్రాణ నష్టాలు సర్వసాధారణమే అయినప్పటికీ? ఆ యుద్ధం కారణంగా ఇతర దేశాలకు.. అది కూడా అలీన ఉద్యమంతో ప్రపంచ శాంతికి బాటలు వేస్తున్న భారత్ లాంటి దేశాలకు నష్టం వాటిల్లుతుండటం గమనార్హం. అమెరికా, ఇరాన్ యుద్ధంలో భారత్ ఏ ఒక్క దేశానికి మద్దతు పలక లేదు. అదే సమయంలో ఇరు దేశాలు చర్చించుకుని ప్రపంచ శాంతికి పాలుపడాలని భారత్ ఆకాంక్షిస్తున్న సంగతీ తెలిసిందే. ఇలాంటి నేపథ్యంలో ఇరాన్ దాడిలో భారత నౌక ధ్వంసం కావడం, అందులోని ఓ భారతీయుడు గల్లంతు కావడం గమనార్హం. ఈ ఏడాది ఫిబ్రవరి 28న ప్రారంభమైన యుద్ధానికి శాశ్వత ముగింపు పలికేందుకు జరుగుతున్న శాంతి ప్రయత్నాలపై తాజాగా జరుగుతున్న పోరాటం కొత్త ప్రశ్నలను లేవనెత్తుతున్నది. ఇక ఈ రెండు దేశాల మధ్య శాంత కల్లేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో జరిపిన రెండు దాడుల కన్నా తీవ్రంగా ఆదివారం ఇరాన్‌లోని 140కు పైగా క్షిపణి, డ్రోన్ కేంద్రాలు, ఆయుధాగారాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, ఇతర ప్రాంతాలపై లక్షిత దాడులు చేసినట్టు ఆమెరికా ప్రకటించింది. 'ఇరాన్ తప్పుడు నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు అది మూల్యం చెల్లిస్తున్నది' అని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ఆన్‌లైన్‌లో పోస్ట్ పెట్టారు. తాము మాత్రమే హ్వార్మూజ్ జలసంధిని నియంత్రించగలమని, దాని ద్వారా పయనించే నౌకలపై చార్జీలు విధించగలమని ఇరాన్ స్పష్టం చేసింది. ఏకపక్ష ఒప్పందాల శకం ముగిసిందని ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ బాఘెర్ ఘాలిబాఫ్ ఘాటుగా వ్యాఖ్యానించారు. కాగా, ఇరాన్ క్షిపణులను తాము సమర్థంగా అడ్డుకున్నట్టు ఖతార్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా క్షిపణి శకలాలు పడి ఒక పిల్లవాడు సహా ముగ్గురు పౌరులు గాయపడ్డట్టు తెలిపింది. ఇరాన్ డ్రోన్లు, క్షిపణులను తాము కూడా అడ్డుకున్నట్టు కువైట్ మిలిటరీ ప్రకటించింది. ఆదివారం బహ్రెయిన్‌లో పౌరులకు మూడుసార్లు హెచ్చరిక సైరన్లు మోగాయి.సైప్రస్ జెండాతో భారత్ బయలుదేరిన జీఎఫ్ఎస్ గెలాక్సీ నౌకపై ఓమన్ తీరం సమీపంలో హార్మూజ్ జల సంధికి చేరుకున్న సమయంలో ఇరాన్ నుంచి దూసుకువచ్చిన బాంబు పడింది. దీంతో గెలాక్సీ నౌకలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. నౌకలో మంటలు చెలరేగిన సమయంలో అందులో ఉన్న 11 మంది భారతీయులు దానిని వదిలేసి చిన్నపాటి లైఫ్ బోటులో ప్రాణాలు కాపాడుకునే యత్నం చేశారు. ఈ క్మంలో 10 మంది భారతీయులు చిన్నబోటులో సురక్షిత ప్రాంతానికి చేరుకోగా? మరో వ్యక్తి మాత్రం గల్లంతయ్యారు. గల్లంతైన వ్యక్తి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై భారత విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. కాగా, ఈ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటిరకు ఇరాన్‌లో 8,531 మంది మరణించారని అమెరికాకు చెందిన మానవ హక్కుల సంఘం హెచ్ఆర్ఏఎన్ఏ పేర్కొంది. వీరిలో 5,607 మంది సామాన్య పౌరులు ఉన్నారని తెలపడం గమనార్హం. అంతేకాదు మృతుల్లో 1244 మంది పిల్లలు కూడా ఉన్నారని పేర్కొనడం గుండెతరుక్కుపోయే విషం. క్షేత్రస్థాయి నివేదికలు, స్థానికుల సమచారం, వైద్య, అత్యవసర వనరులు, అధికారిక ప్రకటనల ఆధారంగా తాము ఈ సమాచారాన్ని సేకరించినట్లు ఆ సంస్థ తెలిపింది. ఆ సమాచారం ఆధారంగా ఇరాన్‌లో 5500 మందికి పైగా చనిపోయారని పేర్కొంది. ఇదిలా ఉండగా అంతర్జాతీయ సంస్థ అయిన రెడ్‌క్రాస్ వాదన మరోతీరు ఉంది. అమెరికా -ఇజ్రాయెల్ దాడుల మూలంగా ఇరాన్‌లో ఇప్పటివరకు కనీసం 3,900 మంది మరణించగా, 60,000 మంది గాయపడ్డారని పేర్కొన్నది. ఇక, మార్చి 2 నుంచి ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 1124 మంది చిన్నారులతో పాటు దాదాపు 3,368 మంది లెబనాన్ పౌరులు మరణించారని లెబనీస్ అధికారులు వెల్లడించారు. అలాగే, లెబనీస్ సాయుధ సంస్థ హిజ్బుల్లాకు చెందిన 400 మంది సైనికులు మరణించారని ఆ సంస్థ ప్రకటించింది. అలాగే ఈ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇరాక్‌లో 702మంది మరణించారు.ఇరాన్ దాడికి ఖండిస్తూ ఆ శాఖ ఓ ప్రకటనను విడుదల చేసింది. దాడి జరిగిన సమయంలో ఓమన్ ప్రభుత్వం వేగంగా స్పందించి? ప్రమాదంలో పడిన భారతీయులను కాపాడిందని ఆ శాఖ తెలిపింది. భారతీయులను కాపాడిన ఓమన్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపింది. గల్లంతైన వ్యక్తి కోసం ఓమన్ దేశ సహాయక సిబ్బందితో కలిసి గాలింపు చేపట్టినట్లు తెలిపింది.

# సామాన్య భక్తులకేనా దైవభీతి?

నేటి సమాజంలో కొందరి దృష్టిలో, కొన్ని చోట్ల వ్యాపారానికి పెద్ద కేంద్రంగా భక్తి మారింది. కొత్త ఆలయ నిర్మాణమంటే భక్తులు, పాలకమండళ్ల ప్రతినిధులు, పాలకులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నారు. ఆలయం ఎంత పెద్ద స్థలంలో, ఎన్ని అంతస్తుల్లో కడుతున్నారన్నదే ప్రధాన అంశం అవుతున్నది. దేశంలో ఓ కొత్త గుడి కట్టగానే 'మీరు చూశారా? చూసొచ్చారా?' అనే చర్చ మొదలవుతున్నది. భక్తుల తాకిడి, హుండీ రాబడి పెరుగడంతో ఆలయ నిర్వాహకుల్లో ధన పిశాచి రెక్కలు విప్పుకొంటున్నది. దేవుడంటే భయభక్తులు ఉన్నవారు దర్శనాలతో తరిస్తుంటే, అస్సలు భయం లేనివారి దారి మరోలా ఉన్నది. చిన్న దొంగ తాను దొంగనని ఒప్పుకొంటాడు. పెద్ద దొంగ మాత్రం మహాభక్తుడిగా వేషం కట్టి, సంప్రదాయ పద్ధతులు పాటించి, అవకాశం చిక్కగానే బందిపోటుగా మారుతాడు. సాధారణ జనం నమ్మకం, ధనవంతుల పాపపరిహారం గుడులను బతికిస్తున్నాయి. గుడి ఆదాయాన్ని బట్టి నిర్వాహకుల ఆదాయం కూడా పెరుగుతుంది. ఆధునిక హిందూ దేవాలయ నిర్మాణాల్లో అయోధ్య రామాలయం సర్వోన్నతమైనది. ఈ ఆలయం పూర్తికావడానికి ఏడాది ఉండగానే భక్తుల రద్దీ పెరిగింది. అంత గొప్ప పేరున్న రామమందిరం ఈ మధ్య ఊహించని రీతిలో ఇంటి దొంగల బారిన పడి ఎంతోమంది పరువును గంగలో కలిపింది. భక్తిపారవశ్యంలో వరదలా వచ్చిన రామమందిర నిర్మాణ సొమ్ముకు లెక్కే లేకుండా పోయింది. ఆ ధనరాశుల ముందు నిర్వాహకుల భక్తి, నిష్ఠలు తేలిపోయాయి. దేవుడికిచ్చిన సొమ్ము గురించి భక్తులు లెక్కలు అడుగుతారా? అనే ధీమాతో తోచినంత దోచుకున్నారు. 2021లో ఈ ఆలయం కోసం సింధీ సమాజం ఇచ్చిన రూ.రెండు కోట్ల విలువైన వెండి ఇటుకలకు ఇంకా రసీదు అందలేదు. కానీ నకిలీ రసీదు పుస్తకాలు ముద్రణ అయ్యాయి. సీసీ టీవీల కంటపడకుండా నోట్ల సంచులు రోజుల తరబడి రవాణా అయ్యాయి. ఇదంతా తాత్కాలిక ఉద్యోగుల నిర్వాకమైనా..? పెద్దల అండ లేనిదే ఇదంతా సాధ్యం కాదు. 'ఇంత బరితెగిస్తారా?' అని ప్రజలు దిగ్భ్రాంతి చెందుతున్నారు. గుడి నిర్మాణాన్ని ప్రతిష్టగా తీసుకొన్న బీజేపీ పెద్దలు



కంగుతిన్నారు. ప్రజల ముందు ముఖం చాటేయలేక యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ ఈ వ్యవహారంపై విచారణకు ఆదేశించారు. సీఎం ఎన్ని సర్దుబాటు మాటలు మాట్లాడినా దోపిడీని కాదనలేని పరిస్థితి. ఇది బహిరంగ రహస్యమే కానీ, నోరు విప్పలేని అవస్థ. 'ఈ హుండీ దొంగల కేసులను ఎట్టిపరిస్థితిల్లోనూ వాదించబోం' అంటూ ఫైజాబాద్ న్యాయవాదుల సంఘం తేల్చిచెప్పింది. ఒకవేళ ఎవరైనా వాదించడానికి ముందుకు వస్తే వారికి రూ.5 లక్షల జరిమానా విధిస్తామని హెచ్చరించింది. జాతీయ ప్రసార మాధ్యమాలు, పత్రికల్లో రామాలయంలో జరిగిన భారీ దోపిడీపై విమర్శనాత్మక చర్చ జరుగుతున్నది. ప్రభుత్వ విధానాలను ఖండిస్తూ, ఎద్దేవా చేస్తూ ఎన్నో రకాల కార్టూన్లు వస్తున్నాయి. ఆయా కార్టూన్ల ప్రభావం సామాన్య పాఠకులపై తప్పకుండా ఉంటుంది. ఇంత జరిగినా దుష్టశిక్షణ చేయాలని బాల రాముడికి అనిపించడం లేదా? అని సామాన్య భక్తులు ప్రశ్నిస్తున్నారు. అయోధ్య రామాలయంలో నిధులు స్వాహా అయ్యాయని తెలియగానే భక్తుల సంఖ్య, హుండీ ఆదాయం తగ్గాయనే వార్తలు వస్తున్నాయి. దేవుడనేవాడు ఈ విగ్రహాల్లో ఉంటాడా? పూజలు, యాగాలు ఆయన కోరుకుంటాడా? కానుకలు సమర్పిస్తే కోరికలు తీర్చుతాడా? అనే అనుమానాలు రాకుండా ఇంతకాలం గడిచింది. ఇప్పటివరకైతే అన్నీ దేవుడే చూసుకుంటాడు, వారి కర్మ వారే అనుభవిస్తారని దొంగలను వదిలేసే దయాగుణం భక్తులకు ఉన్నది. ఇంత భారీగా ఆలయ సొమ్ము కాజేసిన దొంగలకు తగిన శిక్ష పడుతుందన్న నమ్మకాన్ని కేంద్రం, యూపీ ప్రభుత్వం కలిగించాలి. రామ జన్మభూమిలో ఆలయ నిర్మాణ ఘనత తమదేనని చెప్పుకొనే బీజేపీ, గుడి పేరుతో రాజకీయంగా లబ్ధి పొందిన బీజేపీ, ఇప్పుడు ఎందుకు స్పందించదు? రామభక్తుల మనోభావాలు దెబ్బతిన్నప్పుడు మౌనం వహించడం ఎంతవరకు సమంజసం?

# ఈసీ కొత్త మెలిక!

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) పేరిట దేశంలో కనీవినీ ఎరుగని రీతిలో ఇప్పటికే దాదాపు అయిదున్నర కోట్లమంది ఓటర్లను జాబితాల్లోంచి తొలగించి రికార్డు సృష్టించిన ఎన్నికల సంఘం(ఈసీ)... కొత్త రికార్డులు నెలకొల్పాలని తహతహలాడుతున్నట్టు కన బడుతోంది. 2002 నాటి ఓటర్ల జాబితాలో గల తమ తల్లిదండ్రుల వివరాలు పొందుపరి స్తేనే కొత్తగా 18 యేళ్లు నిండినవారూ, ఓటుహక్కు పొందదల్చుకున్న ఇతరులూ అర్హులవు తారని విధించిన తాజా నిబంధన ప్రకంపనలు రేపుతోంది. బిహార్‌తో మొదలెట్టి ఇంత వరకూ వివిధ రాష్ట్రాల్లో జరిగిన 'సర్'లో లేని నిబంధన ఇప్పుడు కొత్తగా అందరి నెత్తినా పడేసింది. 2002 నాటికే తల్లిదండ్రులు మరణించివున్నా... అప్పట్లో సమయానికి ఇంట్లో లేకపోవటంవల్లనో, పనిపాటల కోసం వేరే ప్రాంతంలో ఉండటంవల్లనో వారి ఓటు హక్కు గల్లంతైవుంటే అలాంటి వాళ్ల పరిస్థితేమిటో చెప్పాలన్న స్పృహ కూడా దానికి లేకుండా పోయింది. అలాంటివాళ్లు కూడా దరఖాస్తులు చేసుకోవచ్చునటం తప్ప మరేమీ వివరణ లేదు! తీరా ఇస్తే ఈ నిబంధన సాకుతో తిరస్కరించటం తప్ప ఒరిగేదేముంటుంది? ఒకరి తర్వాత ఒకరుగా వచ్చిన పాలకుల పుణ్యమా అని ఈ దేశంలో ఇతర చీడలతో పాటు నిరక్షరాస్యత కూడా నిక్షేపంగా ఉంది. 2011 నాటి లెక్కల ప్రకారం అక్షరాస్యత 74.04 శాతం. ఇప్పుడు జాతీయ సగటు 81 శాతమని అంటున్నారు. సంతకం పెట్టగలి గినపాటి జ్ఞానం వచ్చినవారిని అక్షరాస్యులుగా లెక్కేయటంవల్ల ఈమాత్రం కనబడుతోంది. తెలిగ్గా దేన్నయినా చదవగలిగేవారెందరో చెప్పలేం. అలాంటివారు ఇరవైయ్యేళ్ల క్రితం తమ ఓటు ఎక్కడుందో గుర్తుపెట్టుకుని పాత చిట్టాలు వెతకగలరా? ఒకవేళ గుర్తున్నా 2008 పునర్విభజనలో చాలా నియోజకవర్గాల పేర్లు, వాటి పరిధిలోని ఊళ్లు మారాయి గనుక వాస్తవంగా తమ ఓటు ఏ పరిధిలోకి పోయిందో తెలుసుకోలేరు. పైగా ఇది సాగు సీజన్. నాట్లు, యూరియా కొనుగోలు, ఇతరేతర పనుల కోసం రైతులు ఇప్పటికే తిప్పలు పడుతున్నారు. వారి పిల్లలు సైతం ఆ పనులు పంచుకుంటే తప్ప ఒక కొలిక్కి రాదు. జనాన్ని బాధించటానికి ఇంతకన్నా మంచి అదును ఈసీకి దొరకలేనట్టుంది! ఈసీ తీసుకొచ్చిన ఈ 'సర్' రాజ్యాంగబద్ధమేనని సుప్రీంకోర్టు చెప్పివుండొచ్చు. అందులో




చోటు దొరకనివారు ట్రిబ్యునళ్లను ఆశ్రయించవచ్చన్న వెసులుబాటు కల్పించి వుండొచ్చు. కానీ అది నిగ్గుతేలేసరికి పుణ్యకాలం కాస్తా గడిచిపోతుంది. బెంగాల్ సంగతే తీసుకుంటే జాబితాల్లో గల్లంతైనవారు లక్షల్లో ఉండగా... ట్రిబ్యునళ్లు తేల్చిన కేసులు మూడు, నాలుగు వేలు మించలేదు. ఇలాగైతే అంతా తేలేసరికి కనీసం పాతికేళ్లు పడుతుందని న్యాయ నిపుణులు లెక్కేస్తున్నారు. 'సర్'లో చోటు దొరక్కపోతే పింఛన్లు మొదలు కొని గ్యాస్ సిలెండర్ల సబ్సిడీ వరకూ సమస్తం ఆపేయటం కొన్ని రాష్ట్రాల్లో మొదలైంది. రేపో మాపో మీరు ఈ దేశ పౌరులు కాదు... ఇక్కడ ఉండటానికి అనర్హులని చెప్పినా ఆశ్చర్యం లేదు. పోనీ ఈసీ 'స్వచ్ఛమైన' జాబితాను రూపొందించగలుగుతోందా? పరకాల ప్రభాకర్ వంటి సామాజికవేత్తలు చెబుతున్నదాన్నిబట్టి చూస్తే యూపీలో కొన్ని చిరునామాల్లో వందలమంది ఓటర్లు నమోదైవున్నారు. ఇలాంటి ఆరోపణలకు ఈసీ వివరణ ఇచ్చిన దాఖలా లేదు. అసలు అలాంటి బాధ్యత ఉన్నట్టు కూడా అది గుర్తించే స్థితిలో లేదు. ఆంధ్రప్రదేశ్‌లో పలుచోట్ల టీడీపీ కార్యాలయాల్లో, ఆ పార్టీ నేతల ఇళ్లలో 'సర్' దరఖాస్తులు ఎవరికి ఇవ్వాలి... ఎవరికి ఇవ్వకూడదన్న నిర్ణయాలు జరుగుతున్నా యని వైఎస్సార్ కాంగ్రెస్ ఆరోపిస్తోంది. మీడియాలో ఫొటోలు, వీడియోలు వస్తున్నాయి. అయినా ఈసీ ఉలకదు, పలకదు. సంబంధిత బీఎల్ఓలపై చర్యలుండవు. ఈ తంతు గమనిస్తే ఇది 'తీసివేతల ఈసీ'గా కనబడుతోంది. గతంలో ఓటర్ల జాబితా సవరణలో కొత్తగా ఇన్ని లక్షలమంది జమ అయ్యారని... అందులో మొదటిసారి ఓటుహక్కు వచ్చినవారు ఇంతమంది అని ఈసీ గర్వంగా చెప్పుకునేది. ఇప్పుడు తీసివేతలే గర్వకారణంగా మారింది. ప్రపంచంలోనే అన్నీ డిజిటల్ చేశామని గొప్పగా చెప్పుకునే దేశంలో కాగితాల కోసం ఆఫీసుల చుట్టూ తిరిగే స్థితి కల్పించిన ఘనత ఈసీది. మొత్తానికి ఆ సంస్థ మస్తిష్కంలో రేపటి రోజున ఎలాంటి ఆలోచనలు పుడతాయో, ఏం అమల్లోకొస్తుందో అని జనం భయపడే రోజులొచ్చాయి.

## ఏసీబీ వలలో మున్సిపల్ ఏఈ

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, జూలై 14**

పెద్దపల్లి మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) సతీష్‌ను రూ.2. రెండు లక్షల రూపాయలు కాంట్రాక్టర్ వద్ద నుండి తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు తన నివాసంలో వల పన్నీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ మహేందర్ రెడ్డి మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం, పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో కాంట్రాక్టర్ బత్తుల శ్రీను చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులను విడుదల చేయడానికి ఏఈ సతీష్ డబ్బులు డిమాండ్ చేశారన్నారు. బాధిత కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా, వారి సూచనల మేరకు పక్కా ప్రణాళికతో రెండు లక్షల రూపాయలు తీసుకుంటున్న సమయంలో పట్టుకున్నామన్నారు. సతీష్ నిఅనంతరం అదుపులోకి తీసుకున్నారు. విచారణ నిమిత్తం తన విధులు నిర్వహించే మున్సిపల్ కార్యాలయానికి తీసుకెళ్లి సంబంధిత రికార్డులు, బిల్లులు, ఫైళ్లను పరిశీలించమన్నారు. అనంతరం ఏసీబీ కోర్టుకి తరలించారు. ఇందులోఏసీబీ ఇన్‌స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.



# అధికారులు అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటర్ జాబితాలో చేర్పించాలి

**సమావేశంలో పాల్గొన్న ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి నియోజకవర్గంలోని శుభం గార్డెన్‌లో ప్రత్యేక ఓటరు సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీ గోలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, ఎలాంటి అర్హులైన ఓటరు పేరు జాబితా నుంచి మిస్ కాకుండా



ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని, ప్రజల్లో అవగాహన కల్పించి ఎక్కువ మంది ఈ కార్యక్రమాన్ని వినియోగించుకునేలా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో , ఎస్ ఐ ఆర్ ఇంచార్జ్ రజిత సాయి చంద్,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,మాజీ జెడ్పీటీసీ విజిత రెడ్డి,మున్సిపాల్టీ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం,కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రావు,మాజీ సర్పంచ్ లక్ష్మి నరసింహ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ బాలయ్య,మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత పట్టుదలతో ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాలి.

**వెల్దండ పట్టణ కేంద్రంలో ముగిసిన ఉచిత పోలీస్ ఎస్ఐ శిక్షణ తరగతులు**
**సద్వినియోగం చేసుకున్న ప్రతి ఒక్కరికి**
**ధన్యవాదాలు తెలిపిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



వెల్దండ పట్టణ కేంద్రంలో గత 71 రోజులుగా నిర్విరామంగా కొనసాగిన ఉచిత పోలీస్ ఎస్ఐ కానిస్టేబుల్ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు,

ఈ సందర్భంగా శిక్షణను విజయవంతంగా పూర్తిచేసుకున్న అభ్యర్థులను అభినందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రాబోయే పోలీస్ నియామక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు, శిక్షణతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసమే విజయానికి పునాదులని పేర్కొంటూ, ప్రతి అభ్యర్థి లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు, ప్రభుత్వ ఉద్యోగం అనేది కేవలం ఉపాధి మాత్రమే కాదని, ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే బాధ్యతతో పాటు సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశమని అన్నారు,పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే ప్రణాళికాబద్ధమైన చదువు, శారీరక దృఢత్వం, సమయపాలన, నిరంతర సాధన ఎంతో ముఖ్యమని తెలిపారు,అపజయాలను చూసి నిరుత్సాహపడకుండా, ప్రతి ప్రయత్నాన్ని విజయానికి మార్గంగా మలుచుకోవాలని యువతకు సూచించారు,గత 71 రోజులుగా శిక్షణ తరగతులను క్రమం తప్పకుండా సద్వినియోగం చేసుకున్న అభ్యర్థులను ప్రత్యేకంగా అభినందించి,ఈ శిక్షణ ద్వారా పొందిన జ్ఞానం, నైపుణ్యాలు వారి ఉద్యోగ సాధనలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు,అలాగే భవిష్యత్తులో కూడా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కిల్ ఫ్యాక్టరీ ద్వారా ఎ 1 ఐ టి భాషా నైపుణ్యాలు, ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి, కల్వకుర్తి నియోజకవర్గ యువతకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగి అనే లక్ష్యంతో తమ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని, యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు,శిక్షణ పొందిన అభ్యర్థులు మాట్లాడుతూ ఉచితంగా నాణ్యమైన శిక్షణ అందించడంతో పాటు ఉచిత స్టడీ మెటీరియల్ కూడా అందించి తమలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు, ఈ శిక్షణ తమ ప్రభుత్వ ఉద్యోగ లక్ష్య సాధనకు ఎంతో ఉపయోగపడిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని కోరాతూ,ఖర్చు తో కూడా ఈ శిక్షణ తరగతులను మారుమూల గ్రామీణ యువతకు అందరికి అందుబాటులోకి తెచ్చి ఉద్యోగాల సాధనలో మన నియోజకవర్గ యువతకు దేవుని లా మారిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విశ్వనాథ్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కొండల్ యాదవ్, రాహుల్,శిక్షణ పొందిన అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల వసతుల కల్పించడంలో ప్రభుత్వం విఫలం

**రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలి దారమోని గణేష్**
**సర్పంచ్ రమేష్ గౌడ్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి పట్టణంలో స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో దారమోని గణేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు కనీస మౌలిక వసతుల కల్పనలో కానీ ఉపాధ్యాయుల సర్దుబాటులో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని తెలిపారు.విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు అయిపోయినప్పటికీ ఇప్పటికీ పాఠ్య పుస్తకాలు అందకపోవడంతో విద్యార్థులకు విద్యాబోధనకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు రాకపోవడం సిగ్గుచేటు. ఎక్కడ కూడా ఉపాధ్యాయులు తరగతుల వారిగా లేకపోవడం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వారి విద్య బోధనకు తీవ్రమైన నష్టం ఏర్పడుతుందని గణేష్ తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి కార్పొరేట్ పాఠశాలకు కొమ్ముకాస్తూ, ప్రైవేటు పాఠశాలలకు వెన్నుదన్నుగా ఉంటూ ప్రభుత్వ పాఠశాలలను అదేవిధంగా గురుకుల పాఠశాలలను నీరుగారుస్తున్నారని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో గురుకుల పాఠశాలలో కాంగ్రెస్ ప్రభుత్వం తర్వాత 100 మందికి పైగా



విద్యార్థులు చనిపోయారని కొన్ని వేల సంఖ్యలో విద్యార్థులకు అస్వస్థకు గురయ్యారని మొన్నటికి మొన్న నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని అమ్రాబాద్ గురుకుల పాఠశాలలో కూడా విద్యార్థులు అస్వస్థకు గురి అయిన విషయాన్ని గుర్తు చేస్తూ ఇకనైనా గురుకుల పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించడంతోపాటు నాణ్యమైన విద్యను భోజనాన్ని అందించాలని డిమాండ్ చేశారు.కల్వకుర్తి పట్టణంలో కుప్పలు తెప్పలుగా ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారం చేసుకుంటూ పాఠశాలలోనే పుస్తకాలు, కాపీలను, దుస్తులను అమ్ముతుంటే విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని వీటి పైన ప్రభుత్వం వెంటనే టాస్క్ ఫోర్స్ నియమించి తనిఖీలు చేపట్టాలని గణేష్ డిమాండ్ చేశారు.ప్రైవేటు పాఠశాలలో విద్యా బోధించేటటువంటి ఉపాధ్యాయులకు కనీసం అర్హత బి.ఈడి కూడా లేకపోవడం విద్యా బోధకులుగా యాజమాన్యాలు తక్కువ జీతాలకు దొరుకుతారని సరైన విద్యార్హత లేని వారిని పాఠశాల ఉపాధ్యాయులుగా నియమిస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని గణేష్ ఆరోపించారు.ప్రైవేటు పాఠశాల బస్సులు కనీస సామర్థ్యాలు కూడా లేనటువంటి బస్సులు నడిపిస్తూ అధిక మొత్తంలో విద్యార్థుల తరలిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రవాణా శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని స్వయంగా రవాణాశాఖ అధికారులు కలిసి వినతి పత్రం ఇచ్చినప్పటి కూడా ఇప్పటివరకు ఏ ఒక్క పాఠశాల బస్సుని కూడా తనిఖీ చేసిన దాఖలాలు లేవని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖ పైన ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులను కల్పించాలి. మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియమించాలి. నూతన పాఠశాల భవనాలను నిర్మించాలని లేనియెడల ముఖ్యమంత్రి కార్యాలయాన్ని ముట్టడిస్తామని గణేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ సిద్ధ మోని రమేష్ గౌడ్, శేఖర్ గౌడ్, రామకృష్ణ, పెరుమాళ్ళ కృష్ణ ,రవి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు ఎన్యూమరేషన్ ఫామ్ లు బిఎల్ఓ లకు అందజేయాలి

**కమిషనర్ మహమూద్ షేక్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి పట్టణ పరిధిలోనీ వివిధ పోలింగ్ స్టేషన్ల ను సందర్శించి కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పరిశీలించి బి ఎల్ ఓ లకు మరియు పట్టణ ప్రజలకు కొన్ని సూచనలు చేసిన కమిషనర్ మహమూద్ షేక్, ఈ సందర్భంగా మాట్లాడుతూ,పట్టణం లో ఇప్పటి వరకు 55% మాత్రమే ఓటరు ఎన్యూమరేషన్ ఫామ్ లు డిజిటలైజెషన్ అయ్యింది అని తెలియజేశారు.పట్టణంలోని ఓటర్లు ఎవరికైనా రెండు ఓట్లు ఉన్నా, కుటుంబ సభ్యులు ఎవరైనా మరణించిన, పట్టణంలోని ఓటర్లు తమ సొంత విలేజ్ లోనే ఓటు ఉంచుకోవాలనుకున్న వారు సదరు బి ఎల్ ఓ కు వివరాలు సమర్పించాలని తెలియజేశారు. పట్టణంలోని ఓటర్లు తమ వివరాలతో కూడిన ఎన్యుమరేషన్ ఫారంలు బిఎల్ఓ కు అందజేయకపోయినా వివరాలు తెలియజేయకపోయినా తమ ఓటు గల్లంతవుతుందని తెలియజేశారు.కావున, పట్టణ ప్రజలందరూ ఓటు హక్కు అనేది మీ ప్రధాన హక్కుగా భావించి తమ ఓటు హక్కు ఎన్యుమరేషన్ ఫారంలను సంబంధిత బి ఎల్ ఓ లకు అందజేసి వివరాలను ఆన్లైన్లో డిజిటలైజేషన్ చేయించుకోవాలని సూచించారు, లేకపోతే మీ ఓటు కోల్పోతారు, కాబట్టి పట్టణ ప్రజలందరూ సహకరించాలని కోరారు.



# ప్రభుత్వ కార్యదర్శిని మర్యాద పూర్వకంగా కలిసిన గుజ్జుల మహేష్



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్ జాజు ని హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి మండలం లోని అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరిన తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్

# ఒకే కాన్పులో 4 మేక పిల్లలు జననం ఆసక్తిగా తిలకిస్తున్న జనం



**ఒకే కాన్పులో నాలుగు పిల్లలకు జన్మనిచ్చిన మేక**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి ఒకే కాన్పులో 4 మేక పిల్లలు జన్మించిన ఘటన తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామపంచాయతీ లోని కర్కస్ తండా లో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా సాధారణంగా మేక ఒకటి లేదా రెండు పిల్లలకు జన్మనిస్తుంది. గ్రామానికి చెందిన రైతు మాజీ సర్పంచ్ సభావాట్ శారద - శంకర్ నాయక్ దంపతులకు చెందిన అల్లరి ముద్దుగా పెంచుకున్న మేకకు ఒకే కాన్పులో 4 పిల్లలకు జన్మనిచ్చింది. ఫస్ట్ కాన్పులో కాన్పులో 2 మేక పిల్లలు,2 కాన్పులో రెండు మేకపిల్లలు, 3 కాన్పులో2 మేక పిల్లలు, 4 కాన్పులో నాలుగు 4 మగ పిల్ల ఉంది. పిల్లలన్నీ ఆరోగ్యం ఉండి చెంగు చెంగునా దుంకుతుంటే వీటిని చూడడానికి ఈ వివిధ గ్రామాల నుంచి, తండావాసులు ఆసక్తి కనబరిచారు.

# ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పై కేసు నమోదు చేయాలి



**పిటిషన్ అందజేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రెస్ మీట్ లో భాగంగా తెలంగాణ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టులో బీఆర్ఎస్ నాయకులు పార్టీ అధినేత కేసీఆర్ ,కేటీఆర్ , హరీష్ రావు మరియు పార్టీ నాయకులు రక్తం తో నీరు పారించి పంటలు పండించాలని చేసిన వాక్యాలకు అదేవిధంగా బండరాయి కట్టుకొని బావిలో దూకాలి అని హింసను మరియు ఆత్మహత్యను ప్రేరేపించే విధంగా మాట్లాడినందుకు గాను , బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుల పిలుపు బీ ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు వట్టేపు కిషోర్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణ పోలీస్ స్టేషన్లో రేవంత్ రెడ్డి మీద పిటిషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో, కల్వకుర్తి మండల బీ ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు వట్టేపు కిషోర్, కల్వకుర్తి పట్టణ యువజన అధ్యక్షులు నక్క ప్రదీప్, మరియు మండల పట్టణ నాయకులు నిరటి మల్లేష్ , ముత్యాల రమేష్, శేఖర్, పరశురాములు , వార్డు సభ్యులు నరేష్ , వట్టేపు గణేష్ తదితరులు పాల్గొన్నారు

# దేవాలయ ఆవరణలో నూతన బోర్ మోటర్ ప్రారంభించిన సర్పంచ్ అనిత మల్లేష్



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండ పల్లి మండలంలోని దేవుని పడకల్ గ్రామ పంచాయతీ పరిధిలో గల నూతనంగా నిర్మిస్తున్నటు వంటి పోచమ్మ గుడి దగ్గర బోర్ వేయడం జరిగింది గుడికి సరిపడా నీళ్లు రావడంతో గ్రామ పంచాయతీ స్తులందరూ హర్షం వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ మరియు ఉప సర్పంచ్ అంబటి వెంకటేష్ కొబ్బరికాయ కొట్టి కొత్త బోరు మోటర్ ను ప్రారంభించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ, ఆలయనికి వచ్చే భక్తులకు త్రాగు నీరు లేకపోవడంతో వారు ఇబ్బందులకు గురవుతున్నారు ప్రజలకు నీరు అందించాలని బోరు వేయడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో, గ్రామ యువకులు పులిజాల మహేష్ గౌడ్, మద్దూరు మహేష్, పులిజాల రాజశేఖర్, రావిచెడు మహేష్, అంబటి నరసింహ, పోలేమోని హరికృష్ణ, కుమ్మరి మల్లేష్, శంకర్, అనిల్, మల్లాచారి, పద్మ, శంకర్, పాల్గొన్నారు.

# వెల్దండ లో ఘనంగా ఎంపీ మల్లు రవి జన్మదిన వేడుకలు

కేకు కట్ చేసిన మండల అధ్యక్షుడు హరికిషన్ లాల్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**




వెల్దండ మండల కార్యాలయంలో టిపిసిసి క్రమశిక్షణ సంఘం చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం కన్వీనర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షుడు హరికిషన్ నాయక్, ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసి, ఒకరికొకరు తినిపించుకుంటూ.. జన్మదిన సంబరం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో నిబద్ధత కలిగిన , క్రమశిక్షణ కలిగిన నిస్వార్థ రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనంగా, ప్రతిక్షణం ప్రజల క్షేమం గురించే రాష్ట్ర అభివృద్ధి గురించి, అహర్నిశలు కృషి చేసే దూరదృష్టి గల నాయకుడు ఎంపీ మల్లురవి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ,డిసిసి ప్రధాన కార్యదర్శి మోతిలాల్ నాయక్ , డిసిసి ఉపాధ్యక్షుడు భూపతి రెడ్డి, వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు భాగ్యమ్మ ఫూల్ సింగ్ నాయక్ ఉప సర్పంచ్ బస్సమోని శ్రీను ముదిరాజ్ నాయకులు కృష్ణ ముదిరాజ్, తిరుపతి రెడ్డి, పుల్లయ్య, వార్డు సభ్యులు గుద్దేటి కిష్టాల్, ముదిగొండ రమేష్, యువ నాయకులు నరసింహ, చందు నాయక్, సక్రు నాయక్, గజిని శ్రీను, కడారి శ్రీనివాస్ యాదవ్, ఈదులపల్లి శ్రీనివాసులు వివిధ గ్రామాల సర్పంచులు, మరియు ఉపసర్పంచ్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి తన సహాయ సహకారాలు అందిస్తా

శ్రీ రామాంజనేయ స్వామీ దేవా లయని సందర్శించిన సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**





కడ్తల్ మండలం,సాలార్పూర్ తండాలో నిర్మాణంలో ఉన్న శ్రీ శివరామాంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించిన

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలతో సమావేశమై నిర్మాణ పురోగతి, ఇంకా పూర్తి చేయాల్సిన పనులపై వివరాలు తెలుసుకున్నారు, ఆలయం గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు కేంద్రబిందువుగా, భావితరాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు,గ్రామ ప్రజల సహకారంతో ఈ ఆలయం ఆదర్శవంతమైన ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకునేలా నిర్మాణం జరగాలని సూచించారు,

తనను ఆలయ అభివృద్ధిలో భాగస్వామిని చేస్తున్నందుకు ఆలయ కమిటీ సభ్యులకు, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ, శ్రీ శివరామాంజనేయ స్వామి వారి ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు,

దేవాలయాలు కేవలం పూజలు నిర్వహించే ప్రదేశాలు మాత్రమే కావు,అవి మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలకు ప్రతీకలు,గ్రామాల్లో ఐక్యత, సామరస్యం, ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడంలో దేవాలయాలు కీలక పాత్ర పోషిస్తాయి,అందుకే గ్రామాభివృద్ధితో పాటు దేవాలయాల అభివృద్ధికి కూడా ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలి, సమాజానికి ఉపయోగపడే ప్రతి మంచి కార్యక్రమానికి నా సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుంది. అని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంపై గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన సేవాభావాన్ని కొనియాడారు, సమాజ సేవతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూడా నిరంతరం అండగా నిలుస్తూ, మా ఆలయ అభివృద్ధికి హామీ ఇచ్చిన సందర్భంగా వారికి ఎల్లవేళలా స్వామి ఆశీస్సులు ఉండాలని ,భవిష్యత్ లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ,సర్పంచ్ ప్రియా రమేష్, ఉప సర్పంచ్ మహేశ్వరి కుమార్, వార్డు సభ్యులతో పాటు స్వామిజి భోజన్ మహారాజ్, చైర్మన్ జగన్, మాజీ సర్పంచ్ విజయ శంకర్, సీనియర్ నాయకులు మోహన్, పంతు నాయక్, తౌర్య నాయక్, దస్రు, ప్రేమ్ కుమార్, పకీర, బాబాతో పాటు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి సన్మానం



**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**
**కొంపల్లి కర్ణాకర్.**
**సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి శివలక్ష్మి జహంగీర్.**

**అగ్నిధారన్యూస్ సిద్ధిపేట జిలా**

గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండల కేంద్రంలో స్థానికి ఎల్లమ్మ టెంపుల్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంపల్లి కర్ణాకర్ సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి శివలక్ష్మి జహంగీర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు దోమ సురేష్ జన్మదినశీ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సురేష్ అష్ట ఆయురారోగ్యాలతో నిండు వర్ధిలలాని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో వార్డు నెంబర్ దండే వెంకటేష్ అమర రాము పనుగట్ల సాగర్ కొంపల్లి నర్సింలు తిమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పోసానిపల్లి మహేందర్ కొంపల్లి భాను గుండ్రు శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోసానిపల్లి మురళి రాకేష్ నాగరాజు సంపత్ ఆరీఫ్ కిరణ్ కొంపల్లి కర్ణాకర్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై కంది విత్తనాల పంపిణీ



**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

జగదేవపూర్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మిషన్ ఫర్ ఆత్మనిర్భర్ భారత్ ఆన్ పల్సెస్ పథకం కింద జగదేవపూర్ రైతు వేదికలో రైతులకు సబ్సిడీపై పిజి ఆర్ 176 కందుల రెడ్ గ్రామ్ విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి యు. వసంతరావు మాట్లాడుతూ, కందుల సాగు విస్తీర్ణాన్ని పెంచడంతో పాటు రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకం ద్వారా నాణ్యమైన విత్తనాలను సబ్సిడీపై అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే పి జి ఆర్ 176 అనే కంది మధ్యస్థ మరియు చల్క నేలలకు అనుకూలమని వర్షాభావ పరిస్థితులను తట్టుకొని 140- 150 రోజులలో కోతకు వస్తుందని తెలిపారు. జగదేవపూర్ మండలానికి మొత్తం 300 కిలోల పిజిఆర్ -176 రకం కందుల విత్తనాలు 75 సంచులు 4 కిలోలుఅందాయని తెలిపారు. ఒక్క 4 కిలోల విత్తన సంచి మొత్తం ధర రూ.520 కాగా, రైతు వాటా రూ.400 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని, మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం సబ్సిడీగా భరిస్తుందని వివరించారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ధృవీకరించిన నాణ్యమైన విత్తనాలను తీసుకుని కందుల సాగు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ విస్తీర్ణ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల ట్రస్ట్ ద్వారా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం




**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి మండలంలోని ఎల్లికల్ గ్రామంలో పాలాది సాయమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఆరెకంటి పరమేష్, శెట్టిపల్లి లోకేష్ ఎన్న మొల్ల వెంకటయ్య, నేరటి శేఖర్, ఎముకంటి వెంకటయ్య, పాలాది పర్వతాలు, గ్రామ పెద్దలు గారెల అశోక్, నాగనులు కృష్ణయ్య, ఉడుతాల భీమయ్య, పాలాది శంకర్, పాలాది రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు అధికారులతో భద్రత సమావేశం



**అగ్నిధార న్యూస్ సుల్తానాబాద్**

మంగళవారం రోజున సుల్తానాబాద్ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ రంజిత్ రావు ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని అన్ని బ్యాంకుల మేనేజర్లతో భద్రతా ఏర్పాట్లు బ్యాంకుల్లో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకుల్లో నాణ్యమైన సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థలు, స్ట్రాంగ్ రూమ్ భద్రత, ఫైర్ సేఫ్టీ పరికరాలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానం, నగదు రవాణా సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించడం వంటి అంశాలపై బ్యాంకు మేనేజర్లకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఖాతాదారులకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని, బ్యాంకు భద్రతకు సంబంధించిన అన్ని ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఐ రంజిత్ రావు, ఎస్ఐ చంద్రకుమార్, పోలీసు సిబ్బంది పట్టణంలోని వివిధ బ్యాంకుల మేనేజర్లు , అధికారులు పాల్గొన్నారు.

## పడకల్ గ్రామంలో ఘనంగా ఎంపీ మల్లురవి జన్మదిన వేడుకలు



**కేక్ కట్ చేసిన సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండ పల్లి మండలంలోని పడకల్ గ్రామంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ఫోరం కన్వీనర్, రాష్ట్ర కాంగ్రెస్ క్రమ శిక్షణ సంఘం చైర్మన్, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి జన్మదిన వేడుకలు సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు.అనంతరం సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల కోసం నిరంతరం పోరాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్న నాయకుడు డాక్టర్ మల్లు రవి అని కొనియాడారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ ప్రజా సమస్యలను పార్లమెంట్తో పాటు అన్ని వేదికలపై సమర్థవంతంగా ప్రస్తావిస్తున్న నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని అన్నారు. మల్లు రవి సేవలు కాంగ్రెస్ శ్రేణులకు ఆదర్శంగా నిలుస్తాయని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం డాక్టర్ మల్లు రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ఆయురారోగ్యాలతో మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## ఉప్పల ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత

**ట్రస్ట్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండల కేంద్రంలోని ఉప్పల ముంతల రవి తండ్రి పేరు రాములు నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడం తో స్థానిక సర్పంచ్ కటికల శేఖర్ ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మ న్ ఉప్పల వెంకటేష్ ట్రస్ట్ ద్వారా సిమెంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో, సర్పంచ్ కటికల శేఖర్, మాజీ సర్పంచ్ లలిత జోతయ్య ఉప సర్పంచ్ కోటీశ్వర్ జంగిరెడ్డిపల్లి సర్పంచ్ మల్లేష్ వార్డ్ నెంబర్ వెంకటేష్ సీనియర్ నాయకులు రవి దశరథ నరసింహ విటల్, మధు, దేవేందర్,తదితరులు పాల్గొన్నారు

## వార్డ్ సభ్యుడి కి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ గ్రామ పంచాయతీ ఐదవ వార్డు సభ్యుడు రేవల్లి మానస రాజు పుట్టిన రోజు సందర్భంగా గ్రామ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీర్వాదం తెలిపారు. కార్యక్రమంలో, ఇంచార్జ్ ఎంపీవో గిరి గౌడ్, ఏఇ వెంకటేశ్వర్లు , ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్,వార్డు సభ్యులు పాలాది మల్లీశ్వరి రంగనాథం, గుద్దటి కిష్టల్, పసునోజు వాణి పురుషోత్తం, ముదిగొండ కవిత రమేష్, మసిగుండ్ల వెంకటేష్, మట్ట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్ గ్రామంలో ఎంపీ మల్లు రవి జన్మదిన వేడుకలు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి జన్మదిన వేడుకలను కేక్ కటింగ్ , వృద్ధులకు మహిళలకు పండ్ల పంపిణీ, చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఏ ఆపద వచ్చినా పిలిస్తే పలికే ప్రియతమా నాయకులు డాక్టర్ మల్లురవి అన్నారు. ఈ కార్యక్రమంలో, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ అంజయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీలు శ్రీనివాసమూర్తి, అంబాజీ, మాజీ ఉపసర్పంచ్ లు అజీజ్,నరసింహ, నాయకులు వెంకట్ రెడ్డి, వద్దే రాజు, పులిజాల విష్ణు, కే.చెన్నాయ్య, నసీర్, ఇర్ఫాన్, జాఫర్, చిపిరి దర్శన్, బొడ్డుపల్లి బాలస్వామి, పాల్గుణ ,నవీన్, ఆఫ్తాబ్, టి సత్యనారాయణ గౌడ్, ఎస్ జనార్ధన్ రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ మల్లురవి జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ఫోరం కన్వీనర్, రాష్ట్ర కాంగ్రెస్ క్రమశిక్షణ సంఘం చైర్మన్, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి జన్మదిన వేడుకలను ఆమనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు.అనంతరం కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల కోసం నిరంతరం పోరాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్న నాయకుడు డాక్టర్ మల్లు రవి అని కొనియాడారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ ప్రజా సమస్యలను పార్లమెంట్తో పాటు అన్ని వేదికలపై సమర్థవంతంగా ప్రస్తావిస్తున్న నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని అన్నారు. మల్లు రవి సేవలు కాంగ్రెస్ శ్రేణులకు ఆదర్శంగా నిలుస్తాయని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం డాక్టర్ మల్లు రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ఆయురారోగ్యాలతో మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో,డీసీసీ కార్యదర్శి మానయ్య సీనియర్ నాయకుడు ధనంజయ జగన్ పర్వతాలు కొండల్ రెడ్డి కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి కో ఆప్షన్ ఖాదర్ ఏఎంసీ డైరెక్టర్ శ్రీశైలం సేవాదళ్ దశరథ్ మాజీ ఎంపీపీ అనిత విజయ్ కృష్ణ నాయక్ ఎంగల్ ప్రసాద్ పూసల సత్యం మైసయ్య రామకృష్ణ జలాల్ ఉప సర్పంచ్ విజయ్ ఉపసర్పంచ్ సురేష్ కాల మల్లయ్య అలీమ్ నాజల్ కండె సాయి ఫరీద్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ రాఘవేందర్ హరిలాల్ సురేష్ కుమార్ శివ బాలు లక్ష్మణ్ నిరంజన్ వెంకటయ్య శేఖర్ శీను కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఆర్య వైశ్య అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

**జగదేవపూర్ ఆర్యవైశ్య సభ్యులు**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

గజ్వేల్ జగదేవపూర్ లో ఆర్య వైశ్య అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం సభ్యులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం సభ్యులు మాట్లాడుతూ ఇప్పటి కి 51వ నెల పూర్తి అయిందని మంగళవారం నిజ జేష్ట అమావాస్య రోజు అన్న ప్రసాద వితరణ లాంటి కార్యక్రమాలు చేస్తే పితృ దేవతల ఆశీర్వాదం ఉంటుందని అన్నారు. ఇదేవిధంగా ప్రతి అమావాస్య రోజున అన్నప్రసాద కార్యక్రమాన్ని శాశ్వతంగా కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘ సభ్యులు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా మహా సభ ఉపాధ్యక్షులు సముద్రాల హరినాథ్, మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు గుబ్బ శ్రీనివాసరావు, వల్లాల వెంకటేశం కుకుటపు కొండలు సానిక కృష్ణమూర్తి పెద్ది శ్రీనివాస్ కూర శ్రీనివాస్ పుల్లూరి కైలాసం గుబ్బ రఘు రాములు పెద్ద శంకర్ జూల కంటి భాస్కర్ రావి కంటి బాల నరసయ్య గూడాల వీరభద్రయ్య రావికంటి శ్రీనివాస్ అయిత బాల్ రాజు అయిత వెంకటేశం అయిత విటాలేశం తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ సుల్తాన ఉమర్ కు నేషనల్ సేవ రత్న అవార్డు

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

సామాజిక సేవా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ కు జన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మక 'నేషనల్ సేవా రత్న' అవార్డు ప్రధానం చేశారు. ఈ అవార్డును మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జేబీ రాజు, జన సాహిత్య అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు డా. పాముల రమణ సంయుక్తంగా ఆమెకు అందజేశారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో జన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మహమ్మద్ సుల్తాన ఉమర్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. సమాజంలో నిరుపేదలు, మహిళలు, అనాథలు, సంచార జాతుల సంక్షేమం కోసం సోషల్



రిఫార్మేషన్ ఫౌండేషన్ ద్వారా ఆమె ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, సామాజిక బాధ్యతతో ప్రజలకు అండగా నిలుస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని ప్రధానం చేసినట్లు వారు తెలిపారు. అనంతరం నేషనల్ సేవ రత్న అవార్డు గ్రహీత మహమ్మద్ సుల్తాన ఉమర్ మాట్లాడుతూ, తన సేవలను గుర్తించి ప్రతిష్ఠాత్మక అవార్డుతో సత్కరించిన జన సాహిత్య అకాడమీ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా సమాజ సేవను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని ఆమె పేర్కొన్నారు. అలాగే సామాజిక, సాహిత్య, ప్రజా సంఘాల ప్రతినిధులు, పలువురు ప్రముఖులు పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ టీవీ ఫౌండర్ బరిగల శివ, ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు ఉపేందర్, రజక సంఘం రాష్ట్ర నాయకులు ముత్యాల నర్సింలు, జన సాహిత్య అకాడమీ సభ్యులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్‌పై దాడి హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

**నిందితులను వెంటనే అరెస్టు చేయాలని పోలీసులకు వినతి**
**మీడియా స్వేచ్ఛపై దాడులను సహించబోమన్న పెద్దపల్లి జిల్లా జర్నలిస్టులు**

**అగ్నిధార న్యూస్,( పెద్దపల్లి):**

జర్నలిస్ట్‌పై జరిగిన దాడి ఘటనలో నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని పెద్దపల్లి జిల్లా జర్నలిస్టులు డిమాండ్ చేశారు. పెద్దపల్లి పట్టణ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. పాత్రికేయుడిపై జరిగిన దాడి కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి కాదని, ప్రజాస్వామ్య విలువలు, భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజలకు వాస్తవ సమాచారాన్ని చేరవేసే మీడియా హక్కుపై జరిగిన దాడిగా అభివర్ణించారు. సమాజంలో జరుగుతున్న సంఘటనలను నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకురావడం జర్నలిస్టుల బాధ్యత అని, అలాంటి బాధ్యతలు నిర్వర్తిస్తున్న పాత్రికేయులపై దాడులు జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. దాడికి పాల్పడిన వారి పైన కఠినమైన సెక్షన్స్ అమలు చేయాలన్నారు. ముఖ్యంగా హత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని పోలీసులను కోరారు. నిందితులకు చట్టప్రకారం కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఎలాంటి భయాందోళనలు లేకుండా తమ వృత్తి బాధ్యతలు నిర్వహించేలా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం పూర్తి భద్రత కల్పించాలని కోరారు. మీడియా స్వేచ్ఛను హరించే ఎలాంటి చర్యలనైనా సహించబోమని స్పష్టం చేశారు. గాయపడిన జర్నలిస్టు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుల యూనియన్ వ్యవస్థాపకుడు అరెల్లి



మల్లేష్, డెమోక్రటిక్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దార మధు, ప్రవీణ్ రెడ్డి, కాల్వ రమేష్, బందెల రాజశేఖర్, సుధాకర్, సంపత్, రాజు, తిరుపతి, శంకర్, శ్రీనివాస్, జైపాల్, అక్షయ్, భాస్కర్, భూమేష్, శ్రీకాంత్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్ష

**కేటీఆర్‌ను కుటుంబ సమేతంగా కలిసిన**
**మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**
**తిరుమల, కామాఖ్య ఆలయ ప్రసాదాలను అందజేత**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):**

భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి కావడమే తమ లక్ష్యమని మాజీ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) నివాసంలో ఆయనను కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించి తీసుకువచ్చిన ప్రసాదంతో పాటు కామాఖ్య అమ్మవారి ఆలయం నుంచి తీసుకొచ్చిన ప్రసాదాన్ని కేటీఆర్‌కు అందజేశారు. కేసీఆర్ నాయకత్వమే తెలంగాణ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి శ్రీరామరక్షగా నిలుస్తుందని కోరుకంటి చందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్,



కోరుకంటి చందర్ కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోరుకంటి చందర్‌తో పాటు ఆయన కుమారుడు మణిదీప్ పటేల్, కోడలు లక్ష్మి స్నేహిత పటేల్, కుమార్తె ఉజ్వల పటేల్, మనవరాలు వినమ్ర పటేల్ పాల్గొన్నారు.

# సింగరేణికి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ హోదా కల్పించాలి

**కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డికి ఐఎన్‌టీయూసీ వినతి**
**సానుకూలంగా స్పందించిన మంత్రి.. త్వరలో చర్యలకు హామీ**

**అగ్ని ధార న్యూస్ ,(శ్రీరాంపూర్):**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ (సీపీఎస్‌యూ) హోదా కల్పించాలని ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి. జనక్ ప్రసాద్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డిని కోరింది. మంగళవారం శ్రీరాంపూర్ అతిథి గృహంలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇటీవల తాడిచెర్ల--2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించినందుకు కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డికి డాక్టర్ జనక్ ప్రసాద్‌తో పాటు ఐఎన్‌టీయూసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సింగరేణికి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ హోదా కల్పించాల్సిన అవసరాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ హోదా లభిస్తే భూసేకరణ ప్రక్రియ వేగవంతం కావడంతో పాటు చట్టపరమైన, పర్యావరణ అనుమతులు త్వరితగతిన లభించే అవకాశం ఉంటుందని వివరించారు. తద్వారా కొత్త బొగ్గు గనుల విస్తరణకు అనుకూల పరిస్థితులు ఏర్పడటంతో పాటు దేశ ఇంధన భద్రత మరింత బలోపేతం అవుతుందని, తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో సింగరేణి పాత్ర మరింత పెరుగుతుందని తెలిపారు.



ఈ వినతిపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఐఎన్‌టీయూసీ నాయకులు తెలిపారు. సింగరేణికి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ హోదా కల్పించే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా అవసరమైన చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ సీనియర్ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, ధర్మపురి, ఉపాధ్యక్షులు శ్యామ్, దాస్, సదానందం, ప్రధాన కార్యదర్శి వికాస్ కుమార్ యాదవ్, మైనింగ్ సిబ్బంది ఇన్‌చార్జి తిరుపతి రాజు, ఉప ప్రధాన కార్యదర్శి గరిగె స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల గుర్తింపు పారదర్శకంగా జరగాలి



**అర్హులైన వారందరికీ గుర్తింపు ఇవ్వాలి**
**నిజమైన ఉద్యమకారులకు న్యాయం చేయండి**
**ఉద్యమకారుల గుర్తింపు కమిటీకి విజ్ఞప్తి**
**ఫోటో ఉద్యమకారుల కమిటీకి వినతి పత్రం అందజేస్తున్న జగదేవ పూర్ మండల ఉద్యమకారులు**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

జగదేవపూర్ తెలంగాణ ఉద్యమంలో పోరాడిన ఉద్యమకారుల గుర్తింపు పారదర్శకంగా జరగాలని జగదేవ పూర్ మండల ఉద్యమకారులు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉద్యమకారుల గుర్తింపు కమిటీ నిర్వహిస్తున్న సమావేశానికి హాజరైన జగదేవపూర్ మండల ఉద్యమకారులు కమిటీ సభ్యులైన కోదండరాం అద్దంకి దయాకర్, రాములు నాయక్, శోభన్ రెడ్డి లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారునికి గుర్తింపు లభించాలని నిజమైన ఉద్యమకారుడికి న్యాయం చేయాలని కోరారు. ఉద్యమకారులను గుర్తించడానికి గతంలో పనిచేసిన జేఏసీ లతోపాటు అన్ని ఉద్యోగ సంఘాలతో సంప్రదింపులు జరిపి అర్హులైన వారి జాబితాను రూపొందించాలన్నారు ముఖ్యంగా గ్రామం, మండలం, నియోజకవర్గ స్థాయిలలో పనిచేసిన ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉద్యమకారుల గుర్తింపు కమిటీ జిల్లా స్థాయిలలో కూడా సమావేశాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని వారు సూచించారు గతంలో జేఏసీ లో పనిచేసిన వారి జాబితాను తీసుకొని వారి ద్వారా ఉద్యమకారుల పేర్లను సేకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగదేవపూర్ మండల ఉద్యమకారులు తుమ్మ కృష్ణ, డి కృష్ణ, బాల్ రాజు, శివ తదితరులున్నారు.

# ఎల్ నినో నానో యూరియా వినియోగంపై అవగాహన



**అగ్నిధార న్యూస్‌మహమ్మదాబాద్:**

మంగంపేట్ గ్రామంలో వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేసే లక్ష్యంతో ఆత్మ (ఏ టీ ఎంఏ) ఆధ్వర్యంలో మహమ్మదాబాద్ మండలంలో నానో యూరియా వినియోగం మరియు ఎల్నినో ప్రభావం నేపథ్యంలో పంటల రక్షణపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడిఏ) శ్రీ. రామ్ పాల్ మహబూబ్ నగర్ డివిజన్, రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, నానో యూరియాను క్రమపద్ధతిలో వినియోగించడం ద్వారా ఎరువుల వినియోగాన్ని తగ్గించి, పంట మార్పిడి చేసి పంటల దిగుబడిని మెరుగుపరచవచ్చు అని తెలిపారు. అలాగే ఎల్నినో ప్రభావంలో వాతావరణ పరిస్థితులు వర్షాలు కురిసే అవకాశం తక్కువగా ఉండుట వలన నీటి నిర్వహణ, సమతుల్య ఎరువుల వినియోగం, పంటల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వ్యవసాయ అధికారి శ్రీ. జె. నరేందర్ , నానో యూరియా పిచికారి సమయం, మోతాదు వినియోగ విధానం పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు యూరియాను పొదుపు చేసుకునే విధానాలు రైతులకు వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారి నిఖిత ఆత్మ టెక్నికల్ సిబ్బంది రక్షిత, గ్రామ సర్పంచ్ వెంకటయ్య, రైతులు దశరథ్ గౌడ్, నర్సింహ రెడ్డి, వెంకటయ్య, అంజిలయ్య రైతులు పాల్గొన్నారు.

# రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి కేంద్రం ముందడుగు

**పనులు పునఃప్రారంభించాలంటూ కేంద్ర మంత్రికి ఎంపీ వంశీకృష్ణ విజ్ఞప్తి**
**కార్మికుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచన**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):**

రామగుండం ఈఎస్ఐ (ఈఎస్ఐ) ఆసుపత్రి నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టే దిశగా ముందడుగు పడింది. కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంగా రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణ అంశంపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కాన్ఫరెన్స్ కాల్ ద్వారా పాల్గొని, గతంలో టెండర్ దశ వరకు వెళ్లి నిలిచిపోయిన రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి ప్రాజెక్టును తక్షణమే పునఃప్రారంభించాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి సింగరేణి, పారిశ్రామిక కార్మికులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కీలక ప్రాజెక్టు అని పేర్కొన్నారు. వేలాది మంది కార్మికులు, వారి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలంటే ఆసుపత్రి నిర్మాణం అత్యవసరమని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో అవసరమైన పరిపాలనా ప్రక్రియలను వేగవంతం చేసి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాన్ని గతంలో పార్లమెంట్‌లో పలుమార్లు ప్రస్తావించినట్లు గుర్తుచేసిన ఆయన, రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి పూర్తయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణంపై కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ, రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించినందుకు ఎంపీ గడ్డం వంశీకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. కార్మికుల ఆరోగ్య భద్రతే తమ ప్రధాన లక్ష్యమని, ఆసుపత్రి నిర్మాణం పూర్తయ్యే వరకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.



# దేశ ఇంధన భద్రతకు అణుశక్తి రంగం కీలకం

పార్లమెంటరీ కమిటీ సమావేశంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ

అగ్ని ధార న్యూస్ ,(న్యూఢిల్లీ):

దేశ ఇంధన భద్రతను బలోపేతం చేయడంలో అణుశక్తి రంగం కీలక పాత్ర పోషిస్తుందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. పార్లమెంటరీ కమిటీ ఆధ్వర్యంలో అణుశక్తి శాఖ (డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ) అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని పలు కీలక అంశాలపై అభిప్రాయాలు వెల్లడించారు.సమావేశంలో దేశంలో అణుశక్తి ఉత్పత్తి విస్తరణ, స్వదేశీ అణు సాంకేతికత అభివృద్ధి, పరిశోధన, అణు విద్యుత్ కేంద్రాల సామర్థ్య పెంపు, భద్రతా ప్రమాణాల అమలు, భవిష్యత్ ఇంధన అవసరాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, భారత్‌ను ఇంధన రంగంలో ఆత్మనిర్భర్‌గా తీర్చిదిద్దడంలో అణుశక్తి కీలక రంగమని పేర్కొన్నారు. పరిశోధన, ఆవిష్కరణలు, ఆధునిక సాంకేతికత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.అణుశక్తి రంగంలో యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన, పరిశోధనా సంస్థల బలోపేతం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా భద్రతా చర్యలను మరింత పటిష్ఠం చేయాలని సమావేశంలో సూచించినట్లు తెలిపారు.దేశ అభివృద్ధి, స్వచ్ఛమైన ఇంధన ఉత్పత్తి, పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాల ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకొని అణుశక్తి రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా పార్లమెంటరీ కమిటీ తన సూచనలు ప్రభుత్వానికి అందించనున్నట్లు సమావేశంలో చర్చ జరిగినట్లు ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు.




# తెలంగాణ బొగ్గు బ్లాక్‌లను సింగరేణికే కేటాయించాలి

12వ వేజ్‌బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ఏఐటీయూసీ వినతిపత్రం

అగ్నిధార న్యూస్,(రామగుండం):

తెలంగాణలోని బొగ్గు బ్లాక్‌లను వేలం ప్రక్రియకు వెళ్లకుండా సింగరేణి సంస్థకే కేటాయించాలని, 12వ వేజ్‌బోర్డు ఏర్పాటు చేసి వేతన ఒప్పంద ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డిని కోరారు.సింగరేణిలో చేపట్టిన “భరోసా యాత్ర”లో భాగంగా మంగళవారం ఆర్జీ–1 ఏరియాలోని ఓసీపీ–5ను సందర్శించిన కేంద్ర మంత్రికి ఏఐటీయూసీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణలో ఉన్న బొగ్గు గనులను వేలం పాటకు పెట్టకుండా సింగరేణికే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే 12వ వేజ్‌బోర్డు వేతన ఒప్పంద ప్రక్రియను ప్రారంభించేందుకు వెంటనే వేతన కమిటీని ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లతో సంబంధం లేకుండా గతంలో అమలైన విధంగానే 12వ వేజ్‌బోర్డు ఒప్పందాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇదే సందర్భంగా తాడిచెర్ల బ్లాక్–2ను సింగరేణి సంస్థకు కేటాయించినందుకు కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డికి శాలువా కప్పి ఏఐటీయూసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

వినతిపత్రం అందజేసిన వారిలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను ఉన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆర్జీ–1 బ్రాంచి నాయకులు మాదన మహేష్, బోగ సతీష్‌బాబు, ఎస్. వెంకట్‌రెడ్డి, గండి ప్రసాద్, గుర్రం ప్రభుదాస్, మానాల శ్రీనివాస్, కారంపూరి వెంకన్న, చంద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# దళిత సంక్షేమంపై సీఎం రేవంత్‌తో జాతీయ ఎస్సీ కమిషన్ సమీక్ష

వర్గీకరణ అమలు, అట్రాసిటీ కేసులు, సబ్సిడీ రుణాలపై చర్చ

సామాజిక న్యాయం సాధనకు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయం

అగ్నిధార న్యూస్,(రామగుండం):

తెలంగాణలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమం, సామాజిక న్యాయం, సాధికారతకు సంబంధించిన పలు కీలక అంశాలపై జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా, సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మంగళవారం సమావేశమయ్యారు. రాష్ట్రంలో దళితుల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణపై సమగ్రంగా సమీక్షించారు.సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్య, ఉపాధి అవకాశాల విస్తరణతో పాటు సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. అలాగే ఎస్సీ వర్గీకరణ అమలు, రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధన దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను కమిషన్‌కు వివరించారు.

జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా, సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల ఆర్థిక సాధికారతకు సబ్సిడీ రుణాల మంజూరును వేగవంతం చేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదయ్యే అట్రాసిటీ కేసుల విచారణను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సామాజిక న్యాయం, సాధికారతకు సంబంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రితో నిర్మాణాత్మకంగా చర్చించినట్లు తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాల అమలుకు జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ తరఫున పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, రాష్ట్ర సాంఘిక న్యాయ, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, షెడ్యూల్డ్ కులాలు, గిరిజనులు, ఓబీసీలు, మైనారిటీల సంక్షేమ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ, ప్రభుత్వ కార్యదర్శి గూడె శ్రీనివాస్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య, కమిషన్ సభ్యులు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# కరువుకు కాళేశ్వరంకు సంబంధం ఏంటి..?

ఎన్డిఎస్ఏ ఆదేశాల మేరకే కన్నేపల్లి పంప్ హౌస్ వద్ద నుండి నీటిని ఎత్తిపోయడం లేదు..

మళ్లీ ముంచడానికే 3 నెలలు మంత్రి పదవి కోరుతున్న హరీష్ రావు..

హరీష్ రావు మంత్రిగా ఉన్న హయాంలోనే కాళేశ్వరం నిర్మాణం కుంగిపోవడం జరిగింది.

మూడు బ్యారేజీలను నిర్మించి గ్యారేజీలుగా మార్చిన చరిత్ర.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా వైఫల్యాలే ఇందుకు నిదర్శనం..

ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ..

అగ్నిధారన్యూస్ కరీంనగర్





మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆర్ బీ గెస్ట్ హౌస్ లో తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మీడియా సమావేశం నిర్వహించారు.

**ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ..**

కేటీఆర్ కరీంనగర్ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన అసత్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రిపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ బురద చల్లడమే పనిగా పెట్టుకున్నాడని విమర్శించారు. ముఖ్యమంత్రికి బుర్రలేదని కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, అసలు బుర్ర లేనిది కేటీఆర్ కే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేటీఆర్ వరుస వైఫల్యాలే ఇందుకు నిదర్శనమన్నారు. నాడు కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల కాసుల వర్షం కురిపించుకున్న బీఆర్ఎస్... నేడు అదే ప్రాజెక్టును కరువుతో ముడి పెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టును బాగు చేసేందుకు మూడు మాసాల కాలం మంత్రి పదవి కావాలని కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అతని హయాంలోనే కాళేశ్వర ప్రాజెక్టు నిర్మాణం కట్టిన నిర్మాణం కుంగిపోవడం జరిగిందన్నారు. ఇది విస్మరించి మరో సారి మంత్రి పదవి కావాలని అడగడం సిగ్గుచేటు అన్నారు. మళ్లీ ముంచడానికి మూడు నెలలు మంత్రి పదవి అడుగుతున్నారన్నారు. అడుగు..బొడుగుగా ఉన్న పెండింగ్ వసూళ్ల కోసమే అని అర్థమవుతోందని విజయరమణ రావు ఎద్దేవా చేశారు. తుమ్మిడి హెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం చేస్తే ఎంతో ప్రయోజనంగా ఉండేదని, పంతాలకు, పట్టుదలకు, అక్రమార్జనకు పోయి గోదావరి నది మీద ప్రాజెక్టు నిర్మించారని అన్నారు. నిర్మించిన మూడేళ్లకే మూడు బ్యారేజీలు ఎందుకు గ్యారేజీలుగా మారాయో బీఆర్ఎస్ సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు, ఎల్ ఎం డి ద్వారా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సుమారు 6 లక్షల ఎకరాలకు రెండు పంటలకు నీరు అందిస్తోందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి దూర దృష్టితో అప్పట్లో నిర్మించిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ఎప్పటికీ లైఫ్ లైన్ గా ఉంటుందన్నారు. కన్నెపల్లి పంపు హౌస్ నుండి మోటార్లను ఆన్ చేసి నీటిని ఎత్తిపోయడం వల్ల పెను ప్రమాదం పొంచి ఉందని అధికారిక ఇంజనీరింగ్ నిపుణులు పేర్కొనడం వల్లే ప్రభుత్వం తగిన విధంగా నడుచుకుంటూ ఉందని అన్నారు. రైతు సంక్షేమాన్ని పట్టించుకోని బీఆర్ఎస్ ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుపెట్టుకొని మొసలి కన్నీళ్లు కారుస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ఏది ఏమైనా ఎన్ డి ఎస్ ఏ తదుపరి నివేదికల ప్రకారమే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ మార్కెట్ చైర్మన్ ఆకుల నర్సయ్య, కార్పొరేటర్లు పడాల అజయ్ గౌడ్ చెల్లోజ రాజు, అజయ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలి

కేంద్ర బొగ్గు శాఖ మంత్రికి సీఐటీయూ వినతిపత్రం

ప్రమాద మరణాలకు రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఈఎస్ఐ, క్వార్టర్ల కేటాయింపుతో పాటు పలు డిమాండ్లు

అగ్నిధార న్యూస్,(రామగుండం):

సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ సిఫారసుల మేరకు వేతనాలు వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి డిమాండ్ చేశారు. సింగరేణి భరోసా యాత్రలో భాగంగా గోదావరిఖనిలోని ఓసీపీ–5ను సందర్శించిన కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు.వినతిపత్రంలో సింగరేణిలో ప్రమాదాల్లో మరణిస్తున్న కాంట్రాక్టు కార్మికుల కుటుంబాలకు బొగ్గు శాఖ మంత్రి ప్రకటించినట్లుగా రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. అలాగే ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్లను కాంట్రాక్టు కార్మికులకు కేటాయించాలని, కన్వేయన్స్ డ్రైవర్లు, గనుల్లో పనిచేసే కార్మికులతో పాటు అన్ని విభాగాల కాంట్రాక్టు ఉద్యోగులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని లేదా వారి కుటుంబ సభ్యులందరికీ సింగరేణి ఆస్పత్రుల్లో ఉచిత వైద్య సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్‌లపై ఉన్న సీలింగ్‌ను ఎత్తివేసి ప్రతి కాంట్రాక్టు కార్మికుడికి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. వేలాది మంది కార్మికులకు ఉపయోగపడే ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణాన్ని జాప్యం లేకుండా పూర్తి చేయాలని, జాతీయ, పండుగ సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.బెల్ట్ క్లీనింగ్, షేల్ పికింగ్, వాటర్ సప్లై, లోడింగ్–అన్‌లోడింగ్, సివిల్, హాస్పిటల్, వర్క్‌షాప్‌లు, ఎక్స్‌ప్లోరేషన్, గెస్ట్ హౌస్‌లు, రైల్వే సైడింగ్, బ్లాస్టింగ్, ఓబీలు, ఎస్ఎంఎస్ ప్లాంట్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పనితత్వానికి అనుగుణంగా సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని వినతిపత్రంలో కోరారు.సమస్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సీఐటీయూ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి, జిల్లా కోశాధికారి ఎం. రామాచారి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. బిక్షపతి, జిల్లా కమిటీ సభ్యులు జి. లక్ష్మారెడ్డి, ఎం.డి. యాకుబ్, గోదావరిఖని పట్టణ కమిటీ సభ్యుడు ఎస్. మధు, కాంట్రాక్టు కార్మికులు ఇండ్ల ఓదెలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయి




ఉద్యోగాల భర్తీలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి: సీపీఎం

హైదరాబాద్ మహాధర్నాను విజయవంతం చేయాలని యువతకు పిలుపు

అగ్నిధార న్యూస్,( రామగుండం):

నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా మోసం చేస్తున్నాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎన్. బిక్షపతి ఆరోపించారు. సీపీఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 15న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మంగళవారం గోదావరిఖని మెయిన్ చౌరస్తాలోని శ్రామిక భవన్‌లో ఉన్న పార్టీ కార్యాలయంలో మహాధర్నా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ.. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో లక్షలాది ఖాళీ పోస్టులు ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చిన వెంటనే లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించి, పరిమిత సంఖ్యలోనే నియామకాలు చేపట్టిందని ఆరోపించారు. పోలీస్ శాఖలో 20 వేల పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించి, ఇప్పుడు కేవలం ఏడు వేల పోస్టులకే పరిమితం కావడం నిరుద్యోగ యువత ఆశలను దెబ్బతీసిందన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాల భర్తీపై ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద బుధవారం నిర్వహించే మహాధర్నాకు జిల్లాలోని నిరుద్యోగ యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వేల్పుల కుమారస్వామి, ఎం. రామాచారి, జి. లక్ష్మారెడ్డి, ఎన్. నర్సయ్య, ఎం.డి. యాకుబ్, రాజమౌళి, మల్లేష్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ఫారాలను బీఎల్వోలకు అప్పగించాలి - కమాన్ పూర్ తహసిల్దార్ వాసంతి




అగ్నిధార న్యూస్ కమన్పూర్

ఓటర్లు తీసుకుపోయిన ఎస్ఐఆర్ ఫారాలను వెంటనే పూర్తి చేసి బీఎల్ఓలకు అప్పగించాలని కమాన్ పూర్ తహసిల్దార్ వాసంతి కోరారు. కమాన్ పూర్ మండలం పెంచికల్పేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్ ను ఆమె గ్రామ సర్పంచ్ పల్లె మాధవి నారాయణతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ (ఎస్ఐఆర్)లో భాగంగా ప్రతి ఒక్కరు తమ ఓటును పరిశీలించుకోవాలని, ప్రతి ఒక్కరు ఓటు హక్కును భాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కాగా గ్రామ సర్పంచ్ పల్లె మాధవి నారాయణ ప్రతి నిత్యం ఎస్ఐఆర్ పై దృష్టి సారించి, పర్యవేక్షణ చేస్తున్నారు. వారి వెంట ఉప సర్పంచ్, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com